Registered No. 1118

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 26-2-42 గురువారము MADRAS, THURSDAY FEBRUARY 26, 1942 ★ No. 322

మీ వ ఖరీదులో
మంచి కాఫీ
కోరువారికి

శ్రేష్ఠమైన కాఫీ

యెరుపు ★
లేబిల్

సరసమైన ఖరీదునకు "పాప్యులర్"
బ్రాండు గ్యారంటీతోనున్న స్వచ్ఛమగు
కాఫీ పొడి

తేయబడిన ★
గింజలు మాత్రమే

పరిశుభ్రమైన ధరలకు రాయల్ బోల్డు, టేబిల్ బ్రాండు, కేబరీ మొదలగు రకములు. పరిపక్వమైన శ్రేష్ఠమగు ముడివిత్తులను మాత్రమే యేరి, మి క్రమము చేసి వేయించి తుదకు మీరు చేరువరికి నాడే వేయించినట్లుండుటకుగాను ఆకాఫీ అతిజాగ్రతగా వ్యాక్యుం పాకెట్ చేయబడును. 3, 5, 7, 14, 20, 28 పౌనుల టిన్నులుగాగాని, విడిగా మీరు మీ వర్తకునిదగ్గర దొరకును. మీ కీ లు దొరకనిచో మీ వ్యాపారులవద్ద లేక మాకుగాని వ్రాసి తెలిసికొనుడు.

వివరములకు
టాటా స్టేన్సు అండ్ కో. లిమిటెడ్.,
మానేజింగు ఏజంట్లు
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ,
లిమిటెడ్, కోయంబత్తూరు.

అన్నిపట్టణములలో యేజంట్లు గలరు.
మద్రాసు నివాసులు యీ విలాసమునకు వ్రాసుకొనుడు:
విశ్వం బ్రదర్సు.
12 అండ్ 13 సైదాపేటదారు, మద్రాసు.

2 బిళ్లలు లేక 10 చుక్కలు
తీసికొనుడు

బలమైన నరములు లేనిదే మీకు దేహదార్ఢ్యము లేదు. ఎల్లప్పుడు అలసియుండువానికి బలముగానుండు వానికి నరముల పటుత్వమే భేదము. నరములకు పోయిన బలమును త్వరలో చేకూర్చుటయే ఫాస్ఫరైన్‌కు గల గొప్ప విలువ. అది మీలోనుంచి మీరు పోగొట్టుకొనినదానిని తిరిగి చేకూర్చును— బలము, సత్తువ, జీవశక్తి కలిగించును.



PHOSFERINE
ఫాస్ఫరైన్
నరములు అలసటవలన కల్గు బాధలన్నిటిని పోగొట్టును.
ప్రొప్రైటర్లు:
ఫాస్ఫరైన్ (ఆట్టన్ & పార్సన్సు) లిమిటెడ్
బర్మింగ్‌హాం, ఇంగ్లాండు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

చ్యవన్ ప్రాశ్ అవలేహ్యం
తుయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధిచేయును. తు॥ 20॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసదాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

బిటువీన్ ఇయర్ బామ్
అన్ని సమయములలో సులభముగా కుదురును

ఈ నాడు - రేపు

ఈనాడు మేము మా కాతాదారులకు తృప్తియగునట్లు సరకు సప్లయి చేయలేకపోవుటచే వారు యిబ్బందికి లోనగుచున్నారు. మేము ప్రస్తుతము యెదుర్కొనవలసిన పరిస్థితులను గమనించి మాకు అన్నివిధముల తోడ్పడుటకు చిరకాలపు కాతాదారులందరిని కోరుచున్నాము. సరఫరాలు కొనుగోలువిషయ మట్లుండగా, మా లేబరేటరీలు సక్రమముగా పనిచేయుచు, భవిష్యత్కాలమునకు ఉక్కునరకులు, విశేషముగాను ప్రయోజనకరముగాను ఉపయోగపడుమార్గము లన్నిటిని అన్వేషించుచునే యున్నవి.

యుద్ధసమయములోనైతము శాంతిసమయమున కక్కరకువచ్చు అవసరముల విషయమై శ్రద్ధగా ఆలోచించుచున్నాము.

TATA-SCOB
టాటా అండ్ స్కోబ్
దేశజీవనములో ఉక్కు గొప్ప ఆర్థికప్రాముఖ్యము గలది.
తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ప్యాసెంజరు ట్రెయినుల సర్వీసు తగ్గించుట

ప్రస్తుత పరిస్థితుల మూలమున యీ రైల్వే తాలూకు ప్యాసెంజరు ట్రెయినుల సర్వీసు తగ్గింపవలసి వచ్చినందులకు కంపెనీవారు చింతించుచున్నారు.

1942 మార్చి 1-వ తేది నుండి దిగువ తెలిపిన ప్యాసెంజరు ట్రెయినులు రద్దుచేయబడును.

బ్రాడ్ గేజి

ట్రెయిను	బయలుదేరట		చేరుట	
		గం॥ని॥		గం॥ని॥
నెం. 29 ప్యాసెంజరు	మద్రాసు సెంట్రల్‌నుండి	12-40	కావలికి	20-55
నెం. 30 ప్యాసెంజరు	కావలినుండి	6-45	మద్రాసు సెంట్రల్‌కు	14-55
నెం. 161 లోకల్ మిక్స్‌డ్	బిట్రగుంటనుండి	5-35	కావలికి	6 18
నెం. 162 లోకల్ మిక్స్‌డ్	కావలినుండి	21-25	బిట్రగుంటకు	22- 0
నెం. 33 ప్యాసెంజరు	ఒంగోలునుండి	8-10	కాకినాడకు	22-12
నెం. 34 ప్యాసెంజరు	కాకినాడనుండి	6-45	ఒంగోలుకు	20-20
నెం. 69 లోకల్	మద్రాసు సెంట్రల్‌నుండి	8-33	తిరువళ్లూరుకు	9-58
నెం. 70 లోకల్	తిరువళ్లూరునుండి	10-28	మద్రాసు సెంట్రల్‌కు	11-55
నెం. 57 ప్యాసెంజరు	తాడేపల్లిగూడెంనుండి	5-35	రాజమండ్రికి	7-10
నెం. 58 ప్యాసెంజరు	రాజమండ్రినుండి	3-35	తాడేపల్లిగూడెంకు	5-15
నెం. 43 ప్యాసెంజరు	తాడేపల్లిగూడెంనుండి	16-53	రాజమండ్రికి	18-20
నెం. 44 ప్యాసెంజరు	రాజమండ్రినుండి	14-58	తాడేపల్లిగూడెంకు	16-30

మీటరు గేజి

నెం. 137 ప్యాసెంజరు	బీజపూర్‌నుండి	6 40	గడగ్‌కు	13- 5
నెం. 138 ప్యాసెంజరు	గడగ్‌నుండి	12-19	బీజపూర్‌కు	19-55
నెం. 171 ప్యాసెంజరు	బెల్గాంనుండి	13-55	మిరాజ్‌కు	17-35
నెం. 172 ప్యాసెంజరు	మిరాజ్‌నుండి	10- 4	బెల్గాంకు	13-25
నెం. 454 మిక్స్‌డ్	దొనకొండనుండి	19-40	బెజవాడకు	2-55
నెం. 455 ప్యాసెంజరు	బెజవాడనుండి	6-25	దొనకొండకు	10-50
నెం. 85 మిక్స్‌డ్	పాకాలనుండి	8-53	కాట్పాడికి	11-30
నెం. 86 మిక్స్‌డ్	కాట్పాడినుండి	17-16	పాకాలకు	20-12

I.T.C.3

THE MARK OF SERVICE

ఎరుపుగీతగల టైరులను గమనించవలయును
INDIA SUPER CYCLE TYRES
ఇండియా సుప్ర సైకిల్ టైర్సు
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

మీ త్రుప్తి కొరకు ఇండియా యుద్ధ రుణ బాండు దూరముగా నుండు సంతోషకరమగు సంధి కొరకు యుద్ధ రుణ బాండు నిలిపివేయుడు

డిఫెన్సు బాండ్లు, సేవింగ్సు సర్టిఫికెట్లను యింకను విశేషముగా కొనుడు.

విజయమునకు
ధర్మముగాను, అప్పుగాను
ధన మొసంగుడు.

కామాగ్నిరసాయనం
మాత్రమాతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తవృద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును కలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు వుచితము. పి.ఆర్. మెడికల్ హోల్, రామచంద్రపురం, తూ॥గో॥

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1758 సం॥రం
వెనికేరు, ఆలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతినైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగు ఉచితము. నెలరోజులకు మందు చార్జీ రు 8-0-0 లు పోస్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
ట్రాంటీలు:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏలూరు.

ఇండియన్ బ్యాంకు,
లిమిటెడ్.
(స్థాపితము - 1907)
హెడ్ ఆఫీసు: నార్తుబ్రిడ్జిరోడ్, మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము		రు. 60,00,000
జారీచేసి, చందాలు వేయబడిన మూలధనము	...	రు. 48,00,000
చెల్లించిన మూలధనము	...	రు. 12,80,000
రిజర్వు, చెల్లింపబడని లాభములు, యితర నిధులు		రు. 21,28,200

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

దంపుడుబియ్యము

ఆరోగ్యము కోరువారు దంపుడు బియ్యము మాత్రమే వాడవలెను

అందువలన పల్లెలలోని బీదవారికి తిండి కలుగును. కిచిలీసాంబా, మొలకొలుకులు, రామసాగరాలు, కుసుములు దంపుడు బియ్యం తయారగుచున్నవి. పలయువారు పా॥ 164 లు గల బ 1-కి రు. 1 వంతున అడ్వాన్సు మణియార్డరు గాపంపిన నమ్మకమైన బియ్యం రయిలులో యోగుపతి చేసి ప్యాసు వి. పి. గా గాని బ్యాంకీల ద్వారా గాని పంపబడును. ధరలు వుత్తర ప్రత్యుత్తరముల వలన తెలుసుకొనవచ్చును.

మద్ది వెంకట రంగయ్య,
విటమిన్ రైస్ అసోసియేషన్ ప్రొప్రయిటరు
గుంటూరు.

అహింసాపరత్వం! హింసా హీనమైనన్న గ్రంథం ఉచితం!! జీవకారుణ్యాభిక్ష రు 1 పంపిస్తే శ్రీరామునికిలం, నందవరీయులు, అశ్వలవారు, విప్రవంశం, అయ్యగారులువారాష్టక్షత్రియులు కరపత్ర ప్రశ్నశాస్త్రం పంపిస్తాం. జీవకారుణ్యసమితి పుష్కర్ఘాట్ - రాజమండ్రి.

మీబిడ్డ ఆరోగ్యమునకు
తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రి వారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

ఆఖరు 5-వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
27-2-42 శుక్ర వారం
మొదలు
శోభనాచల పిక్చర్సువారి
క్రొత్త తెలుగు టాకీ
భక్త ప్రహ్లాద
గగ్గయ్య, రాజేశ్వరి, రామకృష్ణశాస్త్రి, కుంవట్ల, నారాయణరావు, వరలక్ష్మి, వరిపూర్ణ, కోటీశ్వరరావు మున్నగు సుప్రసిద్ధులు నటించినది.
ఇందులో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

రూ 500 లు బహుమతి
నివారణకు, స్టాంపులు అంటించిన కాగితముపై గ్యారంటీ యివ్వబడును.
స్టార్ బ్రాండ్
సంతాన నిరోధమునకు
నమ్మకమైన ఔషధము.
దీని యేమాత్రము కల్గించదు బహిష్టును అరికట్టదు. వెల రూ. 4/8/- (3 మాత్రలు మాత్రమే ఒక్క సంవత్సరమునకు సరి పోవును. ఒక్కసారి వాడి, గుణము కనుగొనుడు. (2.65)
MAGIC CURE MEDICINE CO.,
(A. P. M) P. B. 203, LAHORE

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ప్రస్తుతము మద్రాసు జి.పి.ఓ. నెం. 2/44 మూర్ స్ట్రీటునందున్న మద్రాసు నెం. X.3, పోస్టల్ అండ్ ఆర్. ఎం. ఎస్. కో-ఆపరేటివు క్రెడిట్ ఫండ్ లిమిటెడ్ ఆఫీసు, 1942 మార్చి 1వ తేదీనుండి మద్రాసు త్యాగరాయనగరపోస్టు, నెం. 1 నోరస్వామిమొదలియార్ స్ట్రీటులకు మార్చబడును.

ఆనరరీ కార్యదర్శి.

టెండరు

ఇందు మూలమున తెలియపరచునదేమనగా, 1942 48 సం॥రము స్టేషనరీ సప్లయి చేయుటకు, క్రింటింగుపు నీలుపెంసిల్లు దినువు సంతకము చేసినవారిచే డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసునందు 7-3-1942 సాయంత్రము 5 గం॥ల వరకు తీసికొనబడును. మిగతా వివరములకు రు 1/- చెల్లించి డిస్ట్రిక్టుబోర్డు ఆఫీసునుండి తెలిసికొనుడు.

డిస్ట్రిక్టు ఆఫీసు
కజవ
15-2-42
(సం) కే. రామసుబ్బమ్మ,
ప్రెసిడెంటు.

రు. 25- బహుమతి

నా కుమారుడు చదలవాడ సత్యనారాయణవాదరి అనే షుమారు 14 సం॥రముల పిల్లవాడు షుమారు నెలరోజుల క్రిందట చెప్పకుండా యెచ్చటికో వెళ్లినాడు నల్లగా, బొద్దుగా వుంటాడు. ఖర్చుపట్టినందున తలవెంట్రుకలు ఊడిపోయినవి. సంస్కృతము, హిందీ, తెలుగు భాషలు వచ్చును. ఇంగ్లీషుకూడా కొద్దిగా తెలుసును యీ పిల్లవాని జాడ తెలిసినవారు పోస్టుద్వారా వారికు తెలియపర్చిన యెడల రు 25/-లు బహుమానమిచ్చి పిల్లవానిని తీసుకొని వచ్చెదను -

పెంట్రపగడ పోస్టు,
నడిపేట తాలూకా,
కృష్ణాజిల్లా.

చదలవాడ
సీతారామవర్మ,

బహిష్టు, గర్భము నీ కారణముచే నైనను, 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుచి ప్రవర్తిని", గర్భమొంటి రిజిస్టరు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్వతి" గర్భమొంటు రిజిస్టర్డు. గర్భము వాదు. ఆరోగ్యమును, చెరపక సక్రమము ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తొల్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308.


Diploma 1872. Diploma 1900. Diploma 1930. Diploma 1933.

గురు తైలము
ఇది బొంబులు, అంజనము లన్నింటికి రాజు.
60 సంవత్సరముల వేరు వ్రఖ్యాతులు గడించినది.
వాతము 80, కఫరోగం 96, శూల 18, గుల్మము 8, వాయువు 27, పైత్యం 40, జ్వరములు 64, సన్నిపాతం 13. వీటన్నిటికిని గురుతైలం ప్రశస్తమైనది.
లోపలికి మందుగను, పైకి మందుగను పైచెప్పబడిన వ్యాధుల కన్నిటికిని ఉపయోగించిన మంచి ఫలితము నిచ్చును.
ఎక్కువగ నొప్పిగల రోగములకు తైలమును రాచి కాపడ మీయవలెను.
జ్వరములు, వాతము, వాయువులు, కఫరోగములు, ఏయేచోట వ్యాధి, నొప్పి, వ్యాధినిలకడ, ఉన్నటులతోచునో, ఆచోటులలో గురుతైలమును రాచి రుద్ది, లోపలికిని 1-3 శెనగల పరిమాణం పెద్దలకును, బిడ్డలకు 1-2 మిరియముల ప్రమాణం తేనెలో, లేక పంచదార, మరీ చెప్పబడిన అనుపానములలో ఇచ్చిన వెంటనే గుణ మిచ్చును.
కడుపులో, గొంతులో, చేతులలో, నరములో, పైత్యరోగములో, కఫము చేరినరోగంలో వ్యాధి ఉత్పత్తిస్థాన మెక్కడ వాడిన మిక్కిలి శీఘ్రముగ గుణ మిచ్చును.
లోపలికి పుచ్చుకొను మందులలో అద్భుతగుణముగల మహా సంజీవినూలికలు గలవు అని యెరుగవలెను. మిగిలిన బామ్‌లు, అంజనములు, మున్నగునవి వీనికి సాటి కావేవు.
అన్ని షాపులలోను దొరకును.
డాక్టరు ఎ. మధురం, గురు ఔషధాలయం, తిరుచినాపల్లి.

తిథుల పంచాంగం

శ్రీ వృష సం॥ ఫాల్గున శు॥ ద్వాదశి 1942 సం॥ ఫిబ్రవరి 27 శుక్రవారం

శు॥ ద్వా తె 4-47పున సా 3-17వర్జ్యం రా 12-49 మొ 2-31 కు.

శుక్ర త్రయోదశి ఫిబ్రవరి 28శనివారం

శ॥ త్ర తె 5-42 పూర్వ సా 5-57 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ ఫిబ్రవరి 26-వ తేది

గురువారము

భారత విద్యాసమస్యలు

"ప్రపంచమందంతను కరోరమగు దురాక్రమణలు చెలరేగుచు చీఛత్సముగనున్న ఈ సమయమున, అపూర్వమగు క్లిష్టసమస్య లనేకము నేడు మన యువజన బాహుళ్యము నెదుర్కొనియున్నవి. వానిని గుర్తింపకపోవుట కేవలము గ్రుడ్డితనము." అని తెలుపును, సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు, నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవసందర్భమున గావించిన ప్రసంగము, ఈ దేశము నందలి విద్యావేత్తలను, అధికారులనుగూడ దీర్ఘాలోచనాపరుల నొనర్పవలెను. ప్రస్తుత విద్యావిధానమున, వెంటనే ముఖ్యముగ రెండుమార్పు లవసరమని రామస్వామయ్యరుగారు హెచ్చరించుచున్నారు. వానిలో ఒకటి, పాఠశాలలయందవలంబింపబడు విద్యావిధానము, విద్యార్థులయందు గాఢముగ జాతీయ భావమును పొంపొందించునదిగ నుండనటుల సంస్కరింపవలెనని. భారతీయులు ఇతర స్వతంత్ర జాతులతో సమానమగు గౌరవస్థానము నందవలెననిన తమ స్వాతంత్ర్యమును నిలబెట్టుకొనవలెననిన ఇట్టిజాతీయ భావము చాల అవసరము. ఇంతవరకును, అంతర్జాతీయ భావమునకే ప్రాధాన్యము నొసగుచున్న నోవియటు ప్రభుత్వము గూడ, రష్యనులయందలి జాతీయ భావమునే మేల్కొలిపి, శత్రు నిరోధమునకు దాని పైననే ఆధారపడవలసి వచ్చినది. ఇతరదేశము లన్నియు స్వజాతీయాభిమానముతో వ్యవహరించుచున్నపుడు, ఒక్క దేశముమాత్రము భిన్నముగ నడువజాలదు. కాని, ఈ దేశమున ప్రజల నిపుడు నెదుర్కొనియున్న సమస్య, సాంఘికవిభేదములు గాని, అంతర్జాతీయ భావము గాదు. ఈ విభేదములు, వ్యక్తులయందు స్వార్థపరత్వమును మూర్ఖపుపట్టుదలలను పెంపొందించి, భారతజాతి నంతను శిథిలమొనర్చుచున్నవి. ఈ విభేదములున్నంతవరకు భారతీయులయందే సంఘమువారికి గూడ పురోభివృద్ధి యుండజాలదు. వానిని పూర్తిగ తొలగించుటకు పాఠశాలలే ముఖ్యసాధనము. అయినను, ఇంతవరకు ప్రభుత్వమువారు తమ విద్యావిధానమునందట్టి సంస్కరణమును దలపెట్టియుండలేదు.

ఇదిగాక, పాఠశాలలయందు యువకులకు సరియగు శరీరవ్యాయామము, సైనికశిక్షణమును యేర్పరచి, బ్రహ్మాండమగు పౌరదళముల సిద్ధపరుపవలెనని కూడ సర్ సి. పి. రామస్వామయ్యరుగారు హెచ్చరించుచున్నారు. ఐరోపాఖండ దేశము లన్నిటియందును, రష్యా, జపాను, చైనా దేశములయందును గూడ పాఠశాలలలో నిర్బంధసైనిక శిక్షణ విధానము ఇటీవల కొన్నివత్సరములుగ అమలు జరుగుచున్నది. ప్రయత్నించుచున్నవి. ఇందుచే నిర్బంధపద్ధతులకు విముఖములగు ఇంగ్లండు, అమెరికా దేశములు గూడ, ఇటీవలనే తమ దేశములయందు నిర్బంధ సైనికవృత్తిని ప్రవేశపెట్టవలసివచ్చెను. ఇట్టి ప్రపంచ పరిస్థితులలో, భారతదేశము తన స్వాతంత్రమును సంరక్షించుకొనగలుగవలెననినయెడల, ఇతర దేశములతో బాటు మనము గూడ మన విద్యావిధానమున సైనికశిక్షణమును ప్రధానమగు ఒకఉపాంగముగ నేర్పరుచుకొనుట అవసరమని వేరుగ చెప్పనక్కరలేదు.

కాని, ఈ దేశమున పెద్దపరిశ్రమలను స్థాపించుటకును, ప్రజలకు సైనికశిక్షణము నొసగుటకును, దేశీయులు గావించు ప్రయత్నములు, బ్రిటిషు అధికారుల ఆమోదము నేమాత్రమును పొందజాలకున్నవి. ఈ సందర్భమున బీహారు రాష్ట్రకాంగ్రెసుమంత్రివర్గమువా రొనర్చిన ప్రయత్నములను కేంద్ర ప్రభుత్వము వారెటుల భగ్నపరచిరో మాజీ మంత్రి యగు డాక్టరు సయ్యద్ మహమ్మద్ గారిటీవల గావించిన ప్రకటనవలన తెలియగలదు. ఆ రాష్ట్రమున పాఠశాలలయందును కలాశాలలయందును సైనికశిక్షణము నేర్పరుచుటకును, అందుకు అగు ఖర్చుల నన్నిటిని తామే భరించుటకును రాష్ట్రీయ మంత్రివర్గమువా రన్ని యేర్పాటులను గావించుకొనిరి. ఈ శిక్షణము నకు, బ్రిటిషు సైనికాధికారులను మాత్రమే నియమించెద మని గూడ అంగీకరించిరి. అందుకుగాను రిటైర్డు సైనికాధికారులను, "డమ్మీ తుపాకు"లను సప్లయి చేయవలసినదని కేంద్రప్రభుత్వమువారిని కోరిరి. కాని భారత ప్రభుత్వము వారు "సైనికశిక్షణము కేంద్రప్రభుత్వమునకు సంబంధించినదిగాని, రాష్ట్రీయ ప్రభుత్వమువారిది గాద"ని ఆక్షేపించుచు, బీహారు ప్రభుత్వమువారి కోరికను నిరాకరించిరి. "భారతదేశమున కెట్టి ఉపద్రవకరము లగు పరిస్థితు లేర్పడినను గూడ వాని నెదుర్కొనుటకు కేంద్రప్రభుత్వము సిద్ధముగ నుండె"ననియు, దేశరక్షణ విషయమై యే విధమగు ఆందోళనను చెందనక్కరలేద"నియు గూడ మందలించిరి.

అట్టి చిత్తవృత్తియే యింకను భారతప్రభుత్వము నావహించియున్నయెడల, సర్ సి. పి. రామస్వామయ్యరు గోరిన విద్యాసంస్కరణ లీ దేశమున ఇంతలో అమలులోనికి వచ్చుట అసంభవము. కాని, యుద్ధపరిస్థితులచే, బ్రిటిషు అధికారులు గూడ తమ హ్రస్వదృష్టిచే గల్గుచున్న అపాయముల నిపుడు దెలియగల్గుచున్నారు. దానివలన, ఈ దేశము నెడల బ్రిటిషుప్రభుత్వపు వైఖరియే మారవచ్చును. సర్ స్టాఫర్డు క్రిప్సుగారు నిన్న పార్లమెంటునందు ప్రసంగించుచు, ఈ దేశమున సైనికులకు శిక్షణ మొసగుటకు అధికారులకు కొదువ లేదని నుడివియుండెను. అందుచే, దేశమందంతటను, అధమము హైస్కూళ్లు, కాలేజీలయందైనను, విద్యార్థులకు సైనికశిక్షణ మొసగి దేశరక్షణకు సిద్ధపరచుటకు అధికారులకు ఇక నభ్యంతర ముండరాదు. బ్రిటిషు ఇండియా అధికారులును సంస్థానాధీశులును గూడ ఈ పద్ధతి ననుసరించుచో, కొన్ని నెలలలోనే, భారతదేశమును శత్రునిరోధమునకు పూర్తిగ సంసిద్ధమొనర్చుట కష్టము గాదు.

వ్యాఖ్యలు-విమర్శలు

భారత దేశానికి స్వరాజ్యం ఇంకా యివ్వలేదు అని అనితే, బ్రిటిషు ప్రభుత్వమువారు ఏమంటున్నారు? హిందువులు మహమ్మదీయులు సమానాంగీకారముతో ఏకముఖంగా ఏమి కావలెనో అడుగుటలేదు గనుక యివ్వలేదని జవాబు చెప్పుచున్నారు. ఈ ఉభయ పక్షములవారూ సమానాంగీకారమునకు ఎప్పుడువస్తారండీ అని దేశంలో ఉన్న కాంగ్రెసు నాయకులను అడిగితే, ఏమంటున్నారు.? స్వరాజ్యం లభిస్తేనేగాని సఖ్యత సమాధానం ఏర్పడదని అంటున్నారు. పరదేశీయులు పైన ఉండి పరిపాలిస్తూ ఉన్నంతకాలమూ, భారతీయులు పరాశ్రితులుగానేఉండి, పరస్పర కలహములతో కాలక్షేపం చేస్తూఉంటారు ఎవరైనా అంతే. ఆత్మరక్షణ బాధ్యత లేనప్పుడు బుద్ధితెలియని పిల్లలవలెఅల్లరిచెయ్యక మానరు. తమలో తాము జోట్లాడుకుంటూనే ఉంటారు.

* *

డా॥ అంబేద్కారుగారు బొంబాయినుంచి ఒక స్వాభిప్రాయ ప్రకటన నిన్న వెల్లడించారు. "ఈ దేశంలో పరస్పర సమాధానంలేనటువంటి వివిధ సంఘాలవారు, వివిధపక్షాలవారు తమలోతాము యుద్ధముచేసి తగాదా పరిష్కారంచేసుకోవాలి. ఈ మాట చెప్పినందుకు కొందరు కంగారుపడతారు. కాని, ఇంగ్లాండులో అంతఃకలహాలూ యుద్ధాలూ జరుగలేదా? ఫ్రాన్సులో విప్లవాలు జరిగి కొట్టుకొనలేదా? అమెరికాలోని ప్రజలు దేశస్వాతంత్ర్యంలోనే యుద్ధాలు చేసి స్వపరిపాలన ఏర్పాటుచేసుకోలేదా? కాబట్టి రాజ్యాంగప్రతిష్టంభనలవస్తే దేశమధ్యంలోనే ప్రజలు యుద్ధంచేసి తమతగాదాలు పరిష్కరించుకొంటారు. ఆ రీతిగా పరిష్కరించుకొనే అవకాశం భారతీయులకు లేకుండా బ్రిటిషువారు చేస్తున్నారు." అని అంబేద్కరుగారు అన్నారు.

* * *

అంబేద్కరుగారి కోరిక ఫలించనందుకు వారు ఒకవేళ నిజంగా విచారపడుతున్నారేమోగాని, వారుకోరిన ప్రకారం జరుగనందుకు, భారతజాతి యావత్తూ సంతోషించకమానదు. హిందువులూ మహమ్మదీయులూ కత్తులతో పొడుచుకొని యుద్ధం చెయ్యవలెనని వారి అభిలాషకాబోలు! వారూ వీరూ కూడా జపానువాళ్లతో యుద్ధం చెయ్యవలసిన పరిస్థితివచ్చిందనే విషయాన్ని అంబేద్కరుగారు మరచిపోయి మాట్లాడుతున్నారు ఎటువైపుచూచినా యుద్ధకళలు విసిపించుచున్న యీసమయములో, అంబేద్కరుగారికి వీరావేశం పుట్టినట్లుగా ఉంది.

* * *

మనదేశం అనేక శతాబ్దాలనుంచీ అంతఃకలహాలతో పుట్టి పెరిగి యీ బానిసదశకు వచ్చింది. ఇప్పటికైనా డాక్టరు అంబేద్కరువంటి పెద్దలు జ్ఞానక్షేత్రం తెరచిచూస్తే మంచిది. మనదేశంలో అంతఃకలహాలూ, స్వదేశయుద్ధాలు మనలోమనకు సాగుతూ ఉండవలెనని కోరేవారు భారతదేశశత్రువులుగాని, మిత్రులుగారు. మనలోమనం పోట్లాడుకుంటే మనలను వశపరచుకొనవచ్చునని శత్రువులుపొంచిచూస్తున్నారు. వాళ్లబారాలోకి వచ్చిన తర్వాతనైనా యీమర్మం గ్రహించనక్కరలేదా?

* *

హిందువులు ఈ దేశంలో అధికసంఖ్యాకులు గనుక వాళ్లకే ప్రభుత్వాధికారం ఒప్పగించకూడదని అంబేద్కరుగారు అన్నారు. ఇంకోమాట కూడా అన్నారు. హిందువులకు ప్రభుత్వాధికారం ఒప్పగిస్తే బ్రాహ్మణేతరులున్నూ నిమ్నజాతులున్నూ వృద్ధిలోకి రాకుండా హిందువులు చేస్తారట. సెబాస్! బ్రాహ్మణేతరులున్నూ హరిజనులున్నూ హిందువులు కారని వీరి సిద్ధాంతం! హిందువులంటే బ్రాహ్మణులే అని వారి నిర్వచనంకాబోలు! ఇంత అవకతవక నిర్వచనం చేసిన తర్వాత అంబేద్కరుగారితో ఇక తర్కించవలసినపని లేదు. వారికి భగవంతుడు ఈ అజ్ఞానమును తొలగించుగాకయని ప్రార్థించుచున్నాము.

* * *

స్టాఫర్డు క్రిప్సుగారు బ్రిటిషు మంత్రివర్గములో చేరినతర్వాత ఇండియాకు స్వరాజ్యం ఇస్తిస్తారనే ఆశకలిగింది. ఇండియా విషయమై బ్రిటిషువారు ఏమిచేయవలెనని యోచిస్తున్నారో త్వరలోనే బ్రిటిషు పార్లమెంటులో చర్చిలుప్రధాని, ఒకప్రకటన చేస్తాడని నేను క్రిప్సుగారు పార్లమెంటు సభలో అన్నారు. ఇదుగో భద్రాద్రి! అదుగో భద్రాద్రి! అంటున్నారు. కాని, ఇంకోవైపున శత్రుసేనలుకూడా త్వరలోనే మన దేశానికి రావలెనని యోచిస్తున్నవి. వారూ యోచిస్తున్నారు. వీరూ యోచిస్తున్నారు. కాని, యీరోజువరకు భారతీయుల మొఱ అరణ్యరోదనంగానే ఉంది. అగమ్యగోచరమైన అరణ్యమార్గంలో నడుస్తోంది మన స్వాతంత్ర్యోద్యమరథం.

భారతదేశభవిష్యత్తు-బ్రిటిష్‌ప్రభుత్వనిర్ణయం

త్వరలోనే ప్రకటింపబడునని సర్ స్టాఫర్డుక్రిప్సు సూచన

భారతీయులలో ఐకమత్యము కుదురుటకై బ్రిటను పూర్తిగ తోడ్పడును

చాంగ్‌కైషేక్ హితమును పాటింపవలెనని హూరుజెలీషా ఉద్బోధ

కామన్సుసభలో యుద్ధచర్చా వివరములు

ఇండియా సమస్య

భారతదేశ సమస్యగురించి సర్ క్రిప్సుగారు తమ ఉపన్యాసమున ఇట్లు చెప్పిరి:—

ఇండియా సమస్యను గురించి యీసభలో అన్ని పార్టీలవారుకూడా అధికమైన ఆందోళనమును పెల్లడిస్తున్నారు. ఇప్పుడు ఇండియాకుకూడా మిక్కిలి గొప్ప ఉపద్రవము కలిగేలాగు వుండుటవల్ల ఆ దేశీయులందరూకూడా యేకీభవించి అత్యధికమైన బలముతో శ్రేష్ఠముగా శత్రువులను ప్రతిఘటించవలెనని బ్రిటను దొరతనంవారుకూడా ముఖ్యంగా కోరుతూనే వున్నారు. ఈ సమస్యనంతటిని గురించిన్నీకూడా బ్రిటను దొరతనంవా రిప్పుడు ఆలోచిస్తున్నారు.

ఐకమత్యము పెంపొందించుట

ఇండియాలో అన్ని పార్టీలవారున్నూ మనఃపూర్వకంగా యేకీభవించి పనిచేసేలాప చేయడం విషయంలో బ్రిటనుదేశంలోని అన్ని పార్టీలవారుకూడా యిప్పుడు శక్తివంచన లేకుండా పనిచెయ్యడం మిక్కిలి అవసరమనికూడా బ్రిటనుదొరతనంవారు గుర్తించివున్నారు.

సమగ్రమగు చర్చ

ఇది మిక్కిలి ముఖ్యతమమైన సమస్య గనుక దీనిని గురించి యీ సభలో సమగ్రమైన చర్చ జరగవలెనేగాని అసమగ్రమైన చర్చ జరుగగూడదు. అటువంటి సమగ్రమైన చర్చ జరుగుటకింకా కొన్నిరోజులవరకు వీలుండదు. ఈలోగా ఇండియా సమస్యను గురించి దొరతనంవా రొకనిర్ణయమును చేసి దాని నీ సభవారికి తెలియజేస్తారు. అప్పుడీ సభవారు దానిని గురించి చర్చించవచ్చును.

లండను, ఫిబ్రవరి 25:—

యుద్ధము గురించి కామన్సుసభలో జరిగిన చర్చలో చెనుక యుద్ధమంత్రిగా పనిచేసిన హూరు జెలీషా గారీలాగు చెప్పారు:—

మంత్రివర్గంలోని మార్పులు

"బ్రిటను మంత్రివర్గంలో మార్పులను చేయుటవల్ల ముఖ్యంగా సర్ స్టాఫర్డు క్రిప్సుగారిని మంత్రివర్గంలో చేర్చుటవల్ల అన్ని పక్షాలవారికి కూడా అధికమైన చైతన్యస్ఫూర్తి కలిగింది.

కాలనీల నష్టం

మన కాలనీలలో కొన్ని శత్రువుల వశమైనందున మనకు వాటినుంచి చాలా విస్తారంగా వస్తూవున్న సప్లయిలను మనము పోగొట్టుకున్నాము. ఇదివరకు ప్రపంచంలోని రబ్బరంతా మనకే సొత్తుగా వుండేది. ఇప్పుడు రబ్బరు లేకపోవడంవల్ల దానికి బదులుగా మరియొక వస్తువును వుపయోగించవలసిన స్థితి కలిగింది. జపానువారి యుద్ధనౌకలు ఇండియా సముద్రంలో కూడా చొరబడినందున మన నౌకానిర్మాణ కార్యక్రమమును గురించి మనము పునర్విమర్శనమును చేయవలసివున్నది. "సింగపూరు శత్రువుల వశమవుటవల్ల మనకత్యధికమైన నష్టము కలిగింది. సింగపూరు శత్రువుల వశమవుతుందని మనమెన్నడు తలచియుండలేదు. దీనికి సమాధానమును చెప్పుట సులభమైన పనికాదు." అనినిన్న ప్రభువులసభలో లార్డు నీలమంత్రి క్రానుబోరను ప్రభువు నిజమును వెల్లడించాడు. మనసేవలో కూడా చాలాభాగము నష్టమైనది. ఈ దురదృష్టము లన్నీ మనకేలాగు కలిగాయి?

కాలనీల పరిపాలన

కాలనీలలో మనము నియమించిన అధికారులపరిపాలనము సరిగావుండలేదు. వారు ప్రజల సహకారమును బడయగలిగియుండలేదు. ఆపత్కాలములో ప్రజలు చేయవలసినపనులను నిర్ధారణగా ప్రజలకు తెలుపలేదు. కాలనీలవిషయంలో మనము వెంటనే మనపద్ధతిని మార్చుకోవలెను. ఫిలిప్పయిను దీవులలో ప్రజలు సర్వశక్తులను వినియోగించి శత్రువులను ప్రతిఘటిస్తున్నారు. మలయాలో ప్రజలాలాగు ప్రతిఘటించియుండలేదు. మలయాలో యేర్పడ్డ పరిస్థితులవంటి పరిస్థితులే యిప్పుడు బర్మాలో కూడా కొంతవరకు కనబడుతున్నాయి. బర్మా దేశీయులు సైనికుల కథికోత్సాహముతో సహాయము చెయ్యడములేదు. అందువలన సైన్యముల కార్యాలకు కూడా నిరోధము కలుగుతూవుంది.

చీనా సేనానిసలహా అనుసరింపవలెను

జపానువారితో పోరాడుటలో బర్మా ప్రజలు మన సేనలకు మనఃపూర్వకంగా సహాయం చేసేలాగు మనమిదివరకే గట్టిప్రయత్నము చేసివుండవలసినది. ఇప్పుడు కాలాతీతమైపోయినది. ఇండియాదేశీయులందరు యుద్ధములో మనఃపూర్వకంగా సహాయంచేసేలాగు మనము గట్టిప్రయత్నమునుచేయుట కింకా కాలాతీతంకాలేదు. చీనా ప్రధానసేనాని మార్షలుచాంగకయిషేకు దంపతులు అధికమైనప్రయాసకులోనై విమానంమీద చీనాకు చాలాదూరంలోవున్న ఇండియాకు వచ్చారు. ఇండియావిషయంలో మన కర్తవ్యమును గురించి చాంగకయిషేకుగారు మనకు మంచి సలహా నుయిచ్చివున్నారు గనక బ్రిటను దొరతనంవారు వెంటనే చాంగకయిషేకుగారి సలహాప్రకారము పని చెయ్యవలెను. చెనుకటివలె కాకుండా యిప్పుడు దొరతనంవారు ఇండియానుగురించి అధికమైన ధైర్యముతో నిర్ధారణగాను విపులముగాను వుండే సూచనలను వెంటనే చేయవలెను. ఈ సూచనలు సరియైనవిగావున్నయెడల ఇండియాలో సైన్యములు సమర్థతతో శత్రువులను ప్రతిఘటించగలుగుతాయి. అందువల్ల మనకు జయంకలగదు. ఇవిసరిగా ఉండనియెడల దీనికి విపరీతమైన ఫలితమే కలుగుతుంది.

సర్ ఆక్లండు ప్రకటన

సేమనలు లిబరలు పక్షమునకు చేరిన సర్ రిచ్చర్డు ఆక్లండుగారు మాట్లాడుచు "భారతీయులు స్వాతంత్ర్యమును (ఇండిపెండెన్సు) కోరుతున్నారుగాని అధినివేశన స్వపరిపాలనమును (డొమినియను స్టేటస్సు) కోరడము లేదనిరి.

కాన్సర్వేటివు పక్షమునకు చేరిన సర్ ఆల్ఫ్రెడ్ సాన్సుగారు ఇట్లు చెప్పిరి.

"ప్రస్తుత సమయంలో ఇండియాలో రాజకీయములలో గొప్పమార్పుల నెంతమాత్రము చెయ్యగూడదు."

ఇప్పుడు ఇండియాను ఇండిపెండెన్సు ఇచ్చిన యెడల పదికోట్లమంది ముస్లిములు కూడా తిరగబడతారు.

సర్ స్టాఫర్డు క్రిప్సుగారి ప్రత్యుత్తరము

ఆటుతరువాత సభానాయకుడు లార్డుప్రివీసీలు సర్ స్టాఫర్డు క్రిప్సుగారిగాను విమర్శలు కన్నిటికి యీలాగు సమాధానములను చెప్పారు. వీరికి మంత్రిపదవి లభించినతరువాతి వీరు పార్లమెంటుసభలో నేడే మొదటిసారి మాటలాడారు. వీరు రెండేళ్లక్రితమె ఆఖరుసారి యీసభలో మాట్లాడియుండిరి.

సభానాయకుని ధర్మం

యుద్ధంలో జయంకలుగవలెననే మనమందరమును కూడా కోరుతున్నాము. పార్లమెంటు సభ్యులందరు విమర్శలను సహాయమును కూడా చేస్తూ వుండవలెనని నేను ముఖ్యంగా కోరుతున్నాను.

నేనిపు డీసభకు నాయకుడనుగా వున్నాను. సభవారి అభిప్రాయములను యుద్ధమంత్రివర్గమువారికిన్నీ, యుద్ధమంత్రివర్గమువారి అభిప్రాయములను సభవారికిన్నీ తెలుపుతూవుండడమే సభానాయకునికి ముఖ్యకర్తవ్యము. (వినుడు వినుడు)

సమన్వయ విధానము

మనమందరమున్నూ కలిసివూ నిర్ణయములను చేయవలెను. ఆనిర్ణయములను ఆచరణలో పెట్టవలసి వచ్చినప్పుడు అన్ని పక్షాలవారుకూడా సమాధానపడుటకు అంగీకరించకతప్పదు. పనులు మిక్కిలి శీఘ్రంగానూ, తీవ్రంగానూ జరగవలెనని మంత్రులలోను సభ్యులలోను కూడా కొందరు కోరుతూవుంటారు. కాని, అన్నిపనులు వారు కోరిన రీతిగానే జరగడానికి వీలుండదు. ఉన్నస్థితిలోనే కూపస్థమండూకాలలాగ యెల్లప్పుడు వుండవలెనని మరికొందరంటారు. వీరికోరికకూడా కొనసాగజాలదు. (హర్షము) తీవ్రవాదులు కొంతవరకు చెనుకకు లెగ్గవలెను. తాబేలువలెవారు కొంతవరకు చురుకుగా నుండుటకోరూవుండవలెను. అన్నివందరూ కలసియే ముందుకు పోగలుగుతారు. ఇదివరకు నేను కూడా ప్రభుత్వములు అందరిని అన్నిటినీ విమర్శిస్తూనేవుండేవాడను. విమర్శించేవారున్నూ బలపరిచేవారున్నూ కూడా యీ యుద్ధంలో మనకు జయము కలగవలెననే కోరుతున్నారనే విషయంలో నాకేవిధమైన సందేహమూలేదు. వీరందరూ కూడా తమకు తోచినరీతిని శక్తివంచనలేకుండా సహాయం చేయవలెననే కోరుతున్నారు.

నేటి విషమస్థితి

"ఈ యుద్ధంలో ప్రస్తుతం మిక్కిలి విచారకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతకాలము మనపాలిటికి కాళరాత్రిగావున్నది. దూరపు తూర్పుదేశంలో డచ్చివారు, చీనావారు, అమెరికా సంయుక్తరాష్ట్రాలవారు మొదలైన దేశాలవారు చాలామంది మనకు సహాయం చేస్తూనే వున్నప్పటికి జపానువారు మనదేశాలను ఆక్రమించగలుగుతూనేవున్నారు. జర్మనీవారున్నూ వారితో చేరిన ఇటలీ మొదలైన దేశాలవారున్నూ యిదివరకే మిక్కిలి గొప్ప సన్నాహములను కావించియున్నారు. అందువల్ల యింతకుపూర్వము మనము వహించిన భారములకన్నిటికంటెను మిక్కిలి అధికమైన భారమును మనమిప్పుడు వహించవలసి వచ్చింది. "బ్రిటను అనే వంతెనపైన వేయబడిన ఎండుగడ్డిమేటిని ఇదివరకే మోయలేక మోయలేక మోస్తూవుంది. ఇంకొక్కగడ్డి పోచను వేసినాకూడా దానినడుము విరిగిపోతుంది. ఇప్పుడు జపానువారు మన దేశాలన్ను వశపరచుకోవడమే యీ ఆఖరుగడ్డిపోచను వేయడము. దీనితో బ్రిటను అనే వంతెనడుము విరిగిపోతుంది." అనే దుర్భ్రమ మీ కెవరికీ కూడా కలుగలేదు. మన దేశీయులు మోయవలసిగాని భారము నిదివరకు మోయడములేదు. ఇది ఆఖరుగడ్డిపోచ కాదు. గనక దీనిమట్లే మనదేశీయులనే వంటియొక్క నడు మెంతమాత్రము విరగదు. (హర్షము)

చివరకు మనకే విజయం

చివరకు మనకే జయం కలుగుతుందన్న గట్టినమ్మకము మనకిప్పుడు కూడా సంపూర్ణంగానే వుంది గాని కొన్నివారాలవరకో లేక కొన్ని నెలలవరకో మనమత్యధికమైన ఆందోళనమునకున్నూ చిక్కులకున్నూ గురికావలసే వుంటుంది. ప్రస్తుతం కలిగిన విషమస్థితి యిటుపైని కలుగగల కష్టాలనుబట్టి మన మందరము విజయముకోసము యింకా మిక్కిలి అధికమైన ధైర్యముతో పని చేయవలెను.- అని ప్రధానమంత్రి నేటి సభలో మొట్టమొదట చెప్పేవున్నాడు.

యుద్ధవార్తల ప్రకటన

యుద్ధ రహస్యాలు శత్రువులకు తెలియకుండా వుండేపద్ధతిని యుద్ధానికి సంబంధించిన నిజమైనవార్తలన్నిటినీ ప్రజలకు తెలుపుతూ వుండవలెనని సభ్యులలో చాలామంది చెప్పారు. జయము కలిగినదనిగాని పరాజయము కలిగినదనిగాని దొరతనంవారు బ్రిటను దేశంలోని ప్రజలకు తెలియజేస్తే వారి దీక్షలో యేవిధమైన మార్పు కలుగదని దొరతనంవా రెరుగుదురు గనకనిజమైన వార్తల నన్నిటిని ప్రజలకందరికీ తెలుపుతూ వుండవలెననే దొరతనంవారు కోరుతున్నారు. దేశీయులలో మిక్కిలి హెచ్చుమంది అత్యధికమైన స్థైర్యము నే కలిగివున్నప్పటికి పరాజయము కలిగినదన్న వార్త వినబడినప్పుడుమాత్రమే నిగుత్సాహము కలుగకమానదుగనుక తాత్కాలికంగా యేరంగంలోనైనా మనకిప్పుడు పరాజయం కలిగినా ఆవార్తల నన్నిటిని ప్రకటిస్తూ ప్రజలలో అత్యధికమైన నిరుత్సాహమును కలుగజేయడం యెంతమాత్రము సరియైన పద్ధతి కాదు. చివరకు మనకే జయంకలుగుతుందన్న గట్టినమ్మకం మనకందరికీ కూడా పూర్తిగా వుండగనుక దీనినిగురించే మిక్కిలి తరుచుగా ప్రచారము చేస్తూ వుండవలెను. ఇందువల్ల ప్రజలందరూ అధికోత్సాహంతో యుద్ధానికి కావలసిన సామగ్రులన్నిటిని అత్యధికంగా తయారు చేయడానికి వీలవుతుంది.

ఇండియా సమస్య

త్వరలోనే వచ్చినాతరువాత ఒకప్రకటన చేసెదరు

యుద్ధకాలంలో పెద్దమార్పులుండవు

లండను, ఫిబ్రవరి 24:—

త్వరలోనే ఇండియాకు బ్రిటిషు ప్రభుత్వవిధానమును తెలుపుచూ, చర్చిలు గారు సమగ్రమైన ప్రకటనచేస్తారు, అని డెయిలీ టెలిగ్రాపు పత్రిక రాజకీయవిలేఖరి తెలుపుచున్నాడు. ఇప్పుడే ఇండియా సహకారంపొందుటకు ఆలోచనలు, యుద్ధానంతరం రాజ్యాంగాభివృద్ధి గురించి స్పష్టమైన ప్రకటన గురించి యోచనలు జరుగుచున్నవి.

ఇండియాకు నిజమైన రాజకీయాధికారం ఇవ్వవలెనని మార్షలు ఛాంగ్‌కైషేక్ చేసిన విజ్ఞప్తి లండనులో అత్యంత సానుభూతితో గమనింపబడెను. బ్రిటిషు కామన్వెల్తులో ఇండియా సమానభాగస్వామిగనుండుట ప్రభుత్వంవారి నిశ్చయవిధానమని అది తెలుపుచున్నది. కాని ఇండియా జాతీయజీవితంలోని ముఖ్యవర్గములవారికి అంగీకారమగు విధంగా ఎప్పుడు ఇండియాకు అహోదాను సాధించగలదనేదే సమస్య. యుద్ధకాలంలో కొత్త రాజ్యాంగ పరిశోధన జరుగుట అసాధ్యము. అందువల్ల, యుద్ధసమయంలో అన్ని వర్గములవారు సహకరించునటు చేయుటకు ఇప్పటి రాజ్యాంగచట్టానికి తాబడే మార్పులేమైనా సాధ్యమగునా యని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

ఇండియాలో సేనలకు బ్రెయినింగు

ఇండియాలో సైనికులకు సరైన బ్రెయినింగు నిస్తున్నారా? ఇండియాలో పరిశ్రమల సత్వరాధికంగా వృద్ధిపొందిస్తూనా అని, సభ్యులలో కొందరడిగారు. సైన్యములో కోట్లకొలది ప్రజలు సేవలో చేరుడానికి సిద్ధంగా వున్నారు. వారికి బ్రెయినింగు యియ్యడానికి కావలసిన యేర్పాటులన్నీ యిండియాలో అందివరకే చేయబడెను. నిరందరికి కావలసినపరికరములనన్నిటిని సమకూర్చడమే యిప్పుడు చాలా కష్టముగా వుంది. ఈపరికరములు మిక్కిలి విస్తారంగా లభించిన వెంటనే ఇంకా మిక్కిలి హెచ్చుమంది భారతీయులను సేవలో చేర్చి వారికి బ్రెయినింగు యిస్తారు.

ఇండియాలో పరిశ్రమలను వృద్ధినొందించుట

ఇండియాలో పరిశ్రమలనింకాచాలావృద్ధినొందించుట మిక్కిలి ముఖ్యతమమని బ్రిటను దొరతనంవారు గుర్తించియేవున్నారు. బ్రిటనులోను అన్ని అధినివేశనములలోను కూడా నిర్మాణం చాలా అధికంగా జరగవలసివున్నందున ఇండియాలో పరిశ్రమలను యింకా చాలా వృద్ధినొందించడానికి చాలా యిబ్బందులున్నమాటనిజమే. అయినప్పటికి ఇండియాలోకూడా పరిశ్రమలను వృద్ధినొందించుటకు వెంటనే తగిన యేర్పాటులను చేయడంనిమిత్తం నేను విచారణచేసాను.

"అంతా మీచిపోయిన తరువాతి మలయాదేశాన్ని కాపాడుటకు బ్రిటదొరతనంవారు సేనలను పంపారు. అటువంటి సమయంలో సేనలను పంపడం మంచిపద్ధతి కాదు అని యీసభలో కొందరన్నారు. ఇండియానుంచి పంపబడిన సేనలు సకాలంలో అక్కడికి చేరడము వారు ఆదేశమును కాపాడడము జరిగియుండినట్టయితే ఆదేశానికి సేనలను పంపవందుకు ఈ సభవారు దొరతనంవారిని నిందించకుండా వుంటారా? (హర్షము) ఇప్పుడు సభ్యులకియ కొందరుమాత్రమె నిందిస్తున్నారుగాని ఆనికిరాడు సభ్యులందరుకూడా నిందిస్తారు.

ధైర్యము అవసరము

ప్రస్తుతకాలంలో మనకు కలుగుతూవున్న ఆందోళనం వంటి ఆందోళనమున్నూ యిటువంటి గొప్ప కష్టాలున్న బ్రిటను దేశచరిత్రలో యిదివర కెన్నడూ కూడా కలిగియుండలేదు. ఈ కష్టాలవల్ల మనము కుంగిపోము. ఈ ఆందోళనంవల్ల మనము కృశించిపోము. (హర్షము) యుద్ధంలో శత్రువులను పూర్తిగా వోడించుటకు మనము దృఢసంకల్పమును చేసుకొనివున్నాము. అది తొలగనన్నిటికి తొలగదు. ముందు మన కింక అధికమైన కష్టాలు కలుగవచ్చును. అప్పుడు ఇంకాసభలో సభ్యులుగావున్న వారందరూకూడా ప్రజలలో అత్యధికమైన ధైర్యమున్నూ పట్టుదలయున్నూ కతిగేలాగు వారిని ప్రోత్సాహపరుస్తూవుంటారనడాని కేమీ సందేహం లేదు."

ఈసభలో సర్ స్టాఫర్డుక్రిప్సుగారు రోసగిన ఉపన్యాసములో వారు తేటతెల్లముగానూ మిక్కిలి నూటిగానూ అన్ని విషయములను తెలిపియున్నారు. ఈసభలో సభ్యులుగావున్నవారందరూ కూడా క్రిప్సుగారికి శక్తివంచనలేకుండా సహాయం చేస్తూవుంటారని అనిస్తిను హోపుకిన్సు (ఇండిపెండెంటు) గారన్నారు. చర్చముగసింది. సభ చాలించబడెను.

షోలాపూరులోని ఆంధ్రులు

—(:)—

నూతన చైతన్యము

ఆంధ్ర జన సంఘ మేర్పరుప ప్రయత్నములు

షోలాపూరు, ఫిబ్రవరి 22:— ఆంధ్ర మహాసభ రాష్ట్రీత రాంధ్రశాఖ అర్గనైజరు శ్రీ బి. సదానందమూర్తిగారిట్లు వ్రాయుచున్నారు:— షోలాపూర్ బొంబాయి రాష్ట్రములో ఒక ప్రధానవ్యాపార కార్మిక కేంద్రము. నగరము మొత్తము జనాభా 2 లక్షలు. అందు తెనుగువారు 70 వేలున్నారు. వీరందరును, తెలంగాణా జిల్లాలనుండి వలసబోయి స్థిరవాస మేర్పరచుకొన్నవారే.

నేత మగ్గములలో పనిచేసి జీవించువారు. అనగా పద్మశాలీలు 50 వేలున్నారు. మత సంస్థలు పెక్కులున్నవి.

పురపాలకసంఘమునకు గత సంవత్సరము అధ్యక్షులు శ్రీ పుల్లి మల్లయ్యగారు, ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు. పద్మశాలి సంఘమునకు చెందినవారుగా నున్నారు. 10 గురు సభ్యులు పురపాలక సంఘములో నున్నారు. "షోలాపూర్ సమాచార్" యను మహారాష్ట్రదైనికపత్రికనుండుచున్నవారు స్థిరవాసులైయున్న ప్రముఖ పురపాలకసంఘ సభ్యులు కావుచారే.

"అఖిలభారత పద్మశాలి పత్రిక" (ద్వైభాషాపత్రిక) కార్యస్థానము" షోలాపురమే. దానికి సంపాదకులు శ్రీ బూర్గుల రామకృష్ణయ్యగారు; ఆంధ్ర జనసంఘమును ఏర్పరచుటకై ప్రయత్నించుచున్నారు.

ఆంధ్రమహా సభాధ్యక్షులు సర్ విజయాగారిని ఆహ్వానించుటకును, వారిచే ఆంధ్రజన సంఘ కార్యస్థాన ఉత్సవమును జరుపుటకును ప్రయత్నించుచున్నారు.

ఆర్యవైశ్యసంఘాధ్యక్షుని కృష్ణాజిల్లా పర్యటనము

బెజవాడ, ఫిబ్రవరి 24:— మార్చి నెల 22 వ తేదీ నుండి కృష్ణాజిల్లాయందు ఆర్యవైశ్య సంఘాధ్యక్షులు శ్రీ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారు, ఇతర నాయకులు పర్యటనము గావించెదరు. శ్రీవారు బెజవాడ పట్టణమునకు వచ్చు సమయమున పురపాలకసంఘము, గ్రంథాలయ సంఘము, స్థానిక వైశ్యసంఘము, ఇతర సంస్థలవారు శ్రీవారిని సన్మానించుటకు తీర్మానించిరి. (బ. వి.)

గర్భ నివారణకు, దంపతి—నష్ట, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అవుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. అంతర్జాతీయకూడ తీసికొనబడును. రిజిష్టర్డు నూర్కు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

బహిష్టు

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri). Branch:70, CORNWALLIS ST, Calcutta.

శిశువుల గుండెబలహీనత

"ఇతరపిల్లలతో కలసి ఆడుకొని అలసిపోనిచ్చుటకు భయముగా నున్నది. వాడిది అసలే బలహీనపు గుండె" అని కొన్ని "మా అమ్మాయికి వెధవదగ్గు తగులుకుంది. అది ఏమై ఏంకొంప ముంచుతుందో" అని కొన్ని తల్లు లనుచుండుట ఎన్నిసారులు వినియుండ లేదు?

ఆరుబయలులో ఆడుకొనుట పసిపిల్లల ఊపిరితిత్తులను వృద్ధిచేసి బలపఱచును గనుక అది అత్యవసరము. ఏదో కొద్ది దగ్గున్నదా అంటే అది అపాయకరము కాకమునుపే సకాలములో టస్సనాల్ ఇచ్చి నయము చేసికోవచ్చును.

దగ్గు ప్రారంభదశలో టస్సనాలు వాడిన అది క్షయవ్యాధిక్రిందకు మారదు. లేమిగా అరఖులో ఉండెడి క్రిమిసంహారకమైన పొగ ఊపిరితిత్తుల నాళనాళములలోనికి ప్రవేశించి క్షయ క్రిములను సంహరించును.

ప్రతి తల్లి తన యింటియందు, దగ్గుమొదట వినబడినంతనే ఉపయోగించుటకై, ఒక టస్సనాలు సీసా ఎల్లప్పుడు సిద్ధముగా నుంచవలెను. టస్సనాలు దగ్గు, జలుబు, కోరింతదగ్గు, తొమ్ముపడిసెము, ఉబ్బసము, ఇతర శ్వాసకోశ వ్యాధులందు పసిపిల్లల కేమి పెద్దల కేమి వెంటనే నిరపాయకరముగా సుఖము నొసగగలదు. తనయింటిలో క్షయ వ్యాధి ప్రవేశించి పాతుకొని పోవునేమో అనే నిరంతర భయమును తల్లులకు లేకుండ చేయును.

దగ్గులకు, జలుబులకు, గుండె వ్యాధులకు టస్సనాలున్నకై అడుగుడు

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్., కలకత్తా, బొంబాయి. T R. 4

కర్నూలు జిల్లా పీరియాడికలు కాన్ఫరెన్సు

ఆదర్శగ్రామముల నేర్పరుప నిర్ణయము

జిల్లాలో క్షామపరిస్థితులు లేవని కలెక్టరు ప్రకటన

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 24:— కర్నూలుజిల్లా పీరియాడికల్ కాన్ఫరెన్సు సమావేశము నిన్నటిదినం సాయంత్రం జిల్లా కలెక్టరు శ్రీ టి. యస్. రాజమయ్యగారి అధ్యక్షతను జిల్లా కోర్టు ఆవరణలోని సెంట్రల్ బ్యాంకు భవనములో జరిగెను.

సరకుల-అమ్మకం చట్టము

వాణిజ్య సరకుల అమ్మక చట్టమును జిల్లాలో ప్రవేశపెట్టు విషయమై యేర్పడిన ఉపసంఘమువారి రిపోర్టు చదువబడెను. వీరు వేకళవగ, ప్రత్తిపంటలకు మాత్రము సదరు చట్టము అన్వయించుటకు గాను ఆలోచించిరి.

ఉపసంఘమువారు తమ రిపోర్టును సమావేశమువారికి సమర్పించుచు ప్రస్తుతం సదరు చట్టము ప్రత్తిపంటలకు మాత్రము సదరు చట్టము అన్వయించుటకు గాను ఆలోచించిరి. ఉపసంఘమువారు తమ రిపోర్టును సమావేశమువారికి సమర్పించుచు ప్రస్తుతం సదరు చట్టము ప్రత్తిపంటలకు మాత్రము సదరు చట్టము అన్వయించుటకు గాను ఆలోచించిరి. వారు మాట్లాడుచు రాయలసీమ ఆర్థిక, రాజకీయ, విద్యాభివృద్ధికి, "ఆంధ్రరాష్ట్ర నిర్మాణము" మిక్కిలి అవసరమగుట నొక్కి చెప్పిరి.

తరువాత శ్రీయుత కే. వి. యన్. గౌడు (విద్యార్థి) మాట్లాడుచు రాయలసీమ మహాసభ తాడిపత్రిలో చేసిన తీర్మానముతో యేకీభవించకూడదనియు, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమువల్ల రాయలసీమ కన్నివిధముల మేలు కలుగునని యు నుడివిరి. తరువాతి చాలమంది విద్యార్థులు మాట్లాడిరి.

అధ్యక్షులవారు మాట్లాడుచు రాయలసీమ, సర్కారుల అభివృద్ధికి అన్నివిధముల ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము తోడ్పడుననియు తుంగభద్రా ప్రాజెక్టుకూడ రాష్ట్ర నిర్మాణమువలనే సఫలీకృతమగునని నుడివిరి.

తీర్మానములు

తరువాత ఈ క్రింది తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదించబడెను.

"ఈ సభవారు తాడిపత్రిలో రాయలసీమ మహాసభవారు చేసినతీర్మానముతో యేకీభవించిక, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణమువల్ల ఆర్థిక, రాజకీయ, విద్యావిషయములు చక్కగా రాయలసీమలో అభివృద్ధిచెందుననియు, రాష్ట్రనిర్మాణమువల్లనే తుంగభద్రాప్రాజెక్టు త్వరగా వచ్చునని అభిప్రాయపడుచున్నారు."

"రాయలసీమవారి కోరికప్రకారము, మదరాసుప్రభుత్వము అనంతపురములో నున్న కళాశాలపేరును "దత్తమండల కళాశాల" అను దీతీసివేసి 'రాయలసీమకళాశాల' అనిమార్చవలయునని కోరుచున్నారు." (ఈ పైరెండు తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడెను.) టీ పార్టీ, ఫోటో అయినతరువాత వందనములతో సభ ముగిసెను.

పశు॥ గో॥ ఉపాధ్యాయుల సమావేశము

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 22:— పశు॥ గో॥ జిల్లా ఉపాధ్యాయ సంఘం వార్షిక సమావేశం పెంటపాడులో రావు సాహెబు యర్రమిల్లి నారాయణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది కృత్తి వెంకటరావుగారు (పెంటపాడు) అధ్యక్షులుగను, పి. వి. సూర్యనారాయణగారు (నరసాపురం) ఉపాధ్యక్షులుగను, యన్. సోమయాజులుగారు (తణుకు) కార్యదర్శిగను మరి 20 మంది కార్యవర్గసభ్యులుగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

పశు॥ గో॥ జిల్లా పండితపరిషత్తు

తాడేపల్లి, ఫిబ్రవరి 22:— పై పరిషత్తుసమావేశము కందారపు రామకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. పెమ్మత్స సత్యనారాయణ రాజుగారు (తణుకు) అధ్యక్షులుగను, ప్రతిభాది భయంకర కృష్ణమాచార్యులుగారు (ఏలూరు) కార్యదర్శిగను, గట్టుల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు (ఏలూరు) సహకార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

సూళ్ళూరుపేట తాలూకా రాజకీయ మహాసభ

సూళ్ళూరుపేట, ఫిబ్రవరి 22:— సూళ్ళూరుపేట తాలూకా రాజకీయ మహాసభ ఈ వేళ సాయంత్రము అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారు స్వాగతమిచ్చారు. శ్రీ గండవరపు హనుమారెడ్డిగారు జాతీయపతాకమును నెలకొల్పారు.

నెల్లూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆనం వెంచు సుబ్బారెడ్డిగారు సభను ప్రారం (స్వ. వి.)

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి ఆంధ్రరాష్ట్రం అవసరం

గుంటూరులోని రాయలసీమ విద్యార్థుల తీర్మానం

తాడిపత్రితీర్మానం నిరసన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 23:— నిన్న సాయంకాలము "రాయలసీమ దినోత్సవము" రాయలసీమ హాస్టలు విద్యార్థులచే అతివైభవముగా రాయలసీమ హాస్టలులో శ్రీయుత బి. వెంకటరత్నంగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. సుమారు 45 కళాశాలా విద్యార్థులు, (రాయలసీమనుండి వచ్చి యిచ్చట వున్నవారు) ఈ సభకు హాజరైరి.

ఆంధ్రరాష్ట్రి ఆవశ్యకత

శ్రీయుత పరిసి హనుమంతరావు బి. ఎ., గారు ఆంధ్రరాష్ట్రి ఆవశ్యకతను గూర్చి మాట్లాడిరి. వారు మాట్లాడుచు రాయలసీమ ఆర్థిక, రాజకీయ, విద్యాభివృద్ధికి, "ఆంధ్రరాష్ట్ర నిర్మాణము" మిక్కిలి అవసరమగుట నొక్కి చెప్పిరి.

తరువాత శ్రీయుత కే. వి. యన్. గౌడు (విద్యార్థి) మాట్లాడుచు రాయలసీమ మహాసభ తాడిపత్రిలో చేసిన తీర్మానముతో యేకీభవించకూడదనియు, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమువల్ల రాయలసీమ కన్నివిధముల మేలు కలుగునని యు నుడివిరి. తరువాతి చాలమంది విద్యార్థులు మాట్లాడిరి.

అధ్యక్షులవారు మాట్లాడుచు రాయలసీమ, సర్కారుల అభివృద్ధికి అన్నివిధముల ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము తోడ్పడుననియు తుంగభద్రా ప్రాజెక్టుకూడ రాష్ట్ర నిర్మాణమువలనే సఫలీకృతమగునని నుడివిరి.

తీర్మానములు

తరువాత ఈ క్రింది తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదించబడెను.

"ఈ సభవారు తాడిపత్రిలో రాయలసీమ మహాసభవారు చేసినతీర్మానముతో యేకీభవించిక, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణమువల్ల ఆర్థిక, రాజకీయ, విద్యావిషయములు చక్కగా రాయలసీమలో అభివృద్ధిచెందుననియు, రాష్ట్రనిర్మాణమువల్లనే తుంగభద్రాప్రాజెక్టు త్వరగా వచ్చునని అభిప్రాయపడుచున్నారు."

"రాయలసీమవారి కోరికప్రకారము, మదరాసుప్రభుత్వము అనంతపురములో నున్న కళాశాలపేరును "దత్తమండల కళాశాల" అను దీతీసివేసి 'రాయలసీమకళాశాల' అనిమార్చవలయునని కోరుచున్నారు." (ఈ పైరెండు తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడెను.) టీ పార్టీ, ఫోటో అయినతరువాత వందనములతో సభ ముగిసెను.

ఖరగ్‌పూర్

తెలుగు పిల్లలకు బోధనా సౌకర్యాలు

కెన్నపురి, ఫిబ్రవరి 2:— ఆంధ్రమహా సభాధ్యక్షులు సర్ విజయాగారి కార్యదర్శి శ్రీ పులిగడ్డ సుబ్బారావుగారు ఈ నాడు ఉదయం మద్రాసువచ్చారు. వారిక్రింది ప్రకటన గావిస్తున్నారు. "సర్ విజయాగారి ఆజ్ఞమేరకు ఖరగ్‌పూర్, భోజూడాలలో తెలుగుపిల్లల బోధన సౌకర్యార్థమై బెంగాల్ నాగపూర్ రైల్వే ఏజంటు డంకన్ గారిని కలకత్తాలో శనివారం నేను సందర్శించగా శ్రద్ధగా విని ప్రస్తుతము ఆర్థికఆటంకమును తెలిపిరి. అయినను ఈ సమస్యలో తమ శాయశక్తుల తోడ్పడుటకు అంగీకరించిరి. ఈ దఫా ఖరగ్‌పూర రెల్లివపుడు ఆడపిల్లల స్కూలులలో తెలుగు బోధనను ప్రారంభించే ఏర్పాట్లు చూస్తానున్నారు.

మద్రాసులోని చేనేత పారిశ్రామికుల దుస్థితి

మద్రాసు, ఫిబ్రవరి 22:— నిన్నటిదినం ఉత్తర మద్రాసులోని చేనేతపారిశ్రామికులు శ్రీ సజ్జా మునస్వామిశెట్టిగారి అధ్యక్షతను సమావేశమై యుద్ధపరిస్థితులవల్ల తమసంఘమున కేర్పడిన దుస్థితిని గురించి చర్చసలిపిరి. 11 మందిగల కార్యవర్గముతో ఉత్తర మద్రాసు చేనేత పారిశ్రామికుల సంఘం స్థాపింపబడెను. ఈ సంఘపు దుస్థితిని తొలగించుటకై ప్రభుత్వమువారు కార్పొరేషనువారు మగ్గములకు పనికల్పించవలెనని కోరుచు తీర్మానములు గావింపబడెను.

రంగూనునుండి తిరిగివచ్చిన ఓడ్రులు

బరంపురమునకు స్పెషలు ట్రెయినులో పంపబడుట

బరంపురం, ఫిబ్రవరి 22:— రంగూనునుంచి మద్రాసు వచ్చి మద్రాసులో స్పెషల్ ట్రైనుద్వారా పంపబడిన 314 మందిలో నున్న 84 గురు ఓడ్రులుయిచ్చట దిగిరి. వారికి ప్లాటుఫారంమీద భోజనపదుపాయములు గావించిరి. ప్లాటు ఫారంమీద వారిని న్యూసిపల్ కమిషనర్, వైర్‌మెన్, కలక్టరు, సబ్‌కలక్టరు; పోలీసు శాఖవారు తదితర ఆఫీసువర్గమువారు రిసీవ్ చేసుకొనిరి. భోజనానంతరము వారి నిమిత్తై ఏర్పాటుచేయబడిన బస్సులలో వారివారి గ్రామములకు పంపివేసిరి. స్పెషల్ ట్రైనులో ఇంకను మహమ్మదీయులు చాలామంది కలరు. వీరంతా యింకా ఎగువకు పోవుదురని తెలియుచున్నది. (స్వ, వి)

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము

ప్రత్యేకశాఖాధికారుల నియామకము

తెనాలి, ఫిబ్రవరి 24:— నేటిదినం గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గసమావేశం శ్రీ మంతెన వెంకటరాజుగారి అధ్యక్షతను జరిగినది.

జిల్లాలో వాలంటీరు దళములను నిర్మించుటకు శ్రీ సంపత్కుమారాచార్యులు, సాగి విజయరామరాజు, చిర్రా రామిరెడ్డిగారు ప్రత్యేకోద్యోగులుగ నియమింపబడిరి.

నిర్మాణ కార్యక్రమము సాగించుటకు శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు నియమింపబడిరి.

కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్చుటకు ఒక్కొక్క డివిజనుకు ఒక ప్రత్యేకాధికారి నియమింపబడెను.

విరాళములను పోగుచేయు శ్రీ కల్లూరి చంద్రమౌళి, రావి సూర్యనారాయణచౌదరి, వెలమోలు సీతారామయ్యగార్లు ఒక ఉపసంఘముగ నియమింపబడిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరం మునిసిపలు పనివారలసంఘం

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 24:— ది 11-1-42 వ తారీఖున సమ్మె పరిస్కారాన్ని అధికారులు వుల్లంఘించి, 4 వ డివిజను స్టాపును పూర్తిగా ట్రాన్సఫరుచేసి ఆస్థానంలో సీనియారిటి ప్రకారం పనివారలను వేయకుండా యానాదులను వేయుటవలన సంఘసభ్యులంతా ఆదివారం (22 వ తేదీ) మధ్యాహ్నం ఒక పెద్ద పూరేగింపు జరిపిరి. పైసంఘం ఆధ్వర్యాన ది 23-2-42 తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు "రెడ్ ఆర్మి" 24 వ వార్షికోత్సవము ప్రభాకర చౌదరి అధ్యక్షతను సంఘఆఫీసు దగ్గర జరిగింది.

బళ్లారిజిల్లాలోని క్షామనివారణ కేంద్రములు

గతవారపు నివేదిక

పనిసమయం తగ్గించవలెనని కిసానుసంఘ కార్యదర్శి సూచన

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, ఫిబ్రవరి 24:— ఈవారపుబళ్లారిజిల్లా క్షామనివారణ ప్రభుత్వనివేదికలో మొత్తము 14,045 మందిక్షామపీడితులకు ప్రస్తుతమున్న నూడు మకాములలో ప్రభుత్వ సహాయ మొనర్చబడుచున్నట్లు తెలుపబడినది. గతవారపుసంఖ్య 23,075 కంబలదిన్ని మకాములో 6,779 మంది గాట్కపు జనముండుటచేత యీ మకాము త్వరలో రెండుగా విభజింపబడును. తిమ్మాపురపు పెద్దవర్కు, లీఫ్‌మకాముగా రేపటి నుండి మార్చబడును. నందవరములో 5,340 మంది కూలీలు పనిచేయుచున్నారు. కర్నూలుజిల్లానుండి 200 మంది కూలీలు తిమ్మాపురమునకు వచ్చుచున్నారు.

చేనేత పారిశ్రామికులు

చేనేత పనివారల సహాయమునకై ప్రభుత్వమునుండి ఇంకను ఉత్తరవురాలేదు. ఈ సందర్భమున ఎమ్మిగనూరులో గత శనివారము ఆంధ్రరాష్ట్రి చేనేతపనివార్ల సంఘాధ్యక్షులైన మాచాని సోమప్పగారి అధ్యక్షతన, బహిరంగసమావేశములో సేలం, కంజీవరములోవలె ఇచ్చటకూడ చేనేత పనివారలకు సహాయమొనర్చుటకై కలెక్టరుగారికి అధికారము నివ్వవలెననియు, ఆర్థికదుస్థితికేకాక, క్షామమునకుకూడ గురియైన దత్తమండలములలో చేనేతపనివారలకు వెంటనే సహాయపడవలెననియు, ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానములు కావింపబడి సదరు నకలును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారికి పంపబడెను.

సి. బాలిరెడ్డిగారి వాగ్ధాటి

ఆంధ్రరాష్ట్రీయ కిసాన సంఘ ప్రధాన కార్యదర్శియు, కర్నూలు వాసియు అగు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కంబలదిన్ని, నందవరము క్షామనివారణ కేంద్రములకు రెండురోజులు వెళ్లి, అక్కడ కలవు జనులతో కలిసి మాట్లాడితిని. వారి ఇక్కట్లను తెలుసుకొని సదరు మకాములలో నున్న చార్జి ఆఫీసర్లకు వాటి నెరుక పరచితిని. ప్రతిదినము ఎండలలో, నీడలేని స్థలములలో చాలదూరము నుండి వచ్చి 9 గంటలు పనిచేయుటకు పనివారలకు కష్టము కాన పనికాలము 7 గంటలకు తగ్గించవలెననియు, ప్రభుత్వమువారి "దూరపు అలవెన్సు" ఉత్తరవుప్రకారము దూరము నుంచి వచ్చెడివారిని సాయంత్రము 4-30 గంటలకే విడచివేయవలెననియు, పరిస్థితులను పరికించి పనిని మందింపు చేయునప్పుడు కరుణార్ద్రహృదయముతో అంచనాలుచేయవలెననియు, బాలింతలకు రెండువెలవరకూ ప్రసవానంతరము సెలవు ఇవ్వవలసిన అగత్యము కలదనియు, అధికారులను సూచించితిని. ఎమ్మిగనూరు అనధికార క్షామ నివారణ సంఘాధ్యక్షులగు శ్రీ మాచాని సోమప్ప గారు, ప్రభుత్వక్షామ నివారణపు పనులకు సహకార కృషి సలుపుచున్నారు.

చెరుకుచర్లలో రైతుల దుస్థితి

జప్తుచేయబడిన పశువుల ప్రసూదస్థితి

చెరుకుచర్ల, ఫిబ్రవరి 22:— నందికొట్కూరు తాలూకా రైతుసంఘాధ్యక్షుడు ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రకటన.

చెరుకుచెర్ల గ్రామములోపన్నులకొరకు రైతుల పశువులను జప్తులుచేసి 12 రోజులయినది. కరువువలన పంటలుపండక పోవడమువలన రైతులు శిస్తులు చెల్లించ శక్తిలేక జప్తుచేసిన పశువులను విడిపించుకొనలేదు. పశువుల మేత, నీళ్లు సక్రమవిచారణ లేక చిక్కిశల్యావశిష్టమై యున్నవని తెలియుచున్నది. 21 వ తేదిన కూలీలు పొలాలపై బడి దోపిడిచేసిరి. ఒకవైపున ప్రభుత్వపు పన్నుల దొత్తిడి మరియొకవైపున కరవు పీడన యింకొకవైపు దోపిళ్లువల్ల రైతులస్థితి అధ్వాన్నంగ వుంది. కూలీలకు పనులు చూపి స్తామన్న ప్రభుత్వము యీ ఫిర్కాలో యింతవరకు యేకరవునివారణపనులు ప్రారంభించలేదు. ప్రభుత్వమువారు వెంటనే జప్తులు చేసిన పశువుల దొడలి వెంటనే పూర్తి శిస్తు రిమిషన్ ప్రకటించి కరవుపనులు ప్రారంభించవలెనని ప్రభుత్వమును కోరుచున్నాము"

Glaxo

గ్లాక్సోయందు రికెట్సునుండి శాపాడుటకు నాను విటమిన్ 'డి' కలుపబడినది:

Glaxo

గ్లాక్సోయందు పాండురోగము రాకుండ కాపాడుటకు అధికముగా లోహములనిలు:

మీ రేల యౌవనము గాను, ఆకర్షణీయముగాను ఉండగూడదు

ప్రతిరాత్రి రెండు బైలోబీన్సు పుచ్చుకొనవలె నను సూత్రమును అనుసరించినయెడల మీరు బలముగా నుండవచ్చును. అవి మీ కండ్లలో కాంతిని చేకూర్చి మిమ్ములను చూచుటకు కొన్ని సంవత్సరములు పడుచుగా నుండునట్లు చేసి, మంచి ఆరోగ్యమును చేకూర్చును.

బైలోబీన్సు మీ ముఖవర్చస్సును శుభ్రపర్చి వృద్ధత్వమును పోగొట్టును. అందుచే, మీరు ఆకర్షణీయముగాను, యౌవనముగాను నుండవలెనన్న నిద్రింపబోవుటకు ముందు బైలోబీన్సును సేవించుడు.

ప్రతిదినమును 1,000,000 ల బైలోబీన్సుకంటెగా అమ్మబడుచున్నవి. మందులవర్తకులందరు బైలోబీన్సును అమ్ముదురు. సీసా రూ. 1 ఉచిత శాంపిలుకు పోస్టేజికి ఒకఅణా చీటికూడ వ్రాయుడు.

ఏజంట్లు: దాదా & కో., పి. టి. మదరాసు.

బైలోబీన్సు పనిచేయువిధము:—బైలోబీన్సు శ్రేష్ఠమైన దుంపపదార్థములచే తయారుచేయబడుటచే ప్రతిదినమును సుఖముగా సేవించవచ్చును. అవి జీర్ణశక్తిని వృద్ధిచేయును. రక్తమును శుభ్రపర్చి, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును; ఈవిధముగా మీ ఆరోగ్యమును వృద్ధిపరచును.

BILE BEANS

బైలోబీన్సు మిమ్ములను యౌవనముగా నుంచును.

విశాఖపట్టణమునకు అపాయ మున్నదా!

జిల్లాకలెక్టరుగారి అభిప్రాయము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 23:— విశాఖపట్నం యుద్ధసంఘమువారి యాజమాన్యమున నిన్న సాయంకాలము టౌను హాలులో జిల్లాకలెక్టరు సి. హెచ్. మాస్టర్‌మన్‌గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను.

మేజర్ రోజ్ మెలిరోక్ గారు (6-వరాజపుటూనా రైఫిల్స్) లిబియా దండయాత్రలో మిత్రమండలివారి కెట్లు విజయముచేకూరెనో వివరముగ పటముల సహాయమున ఉపన్యసించిరి.

జిల్లాకలెక్టరుగారి ప్రసంగము

పిమ్మట సభాధ్యక్షులును, జిల్లాకలెక్టరును అగు సి. హెచ్. మాస్టర్‌మన్‌గారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—విశాఖపట్టణ పౌరులనేకులు "జపాన్ దాడివలన మన సముద్రతీరమునకును, పట్టణమునకును ప్రమాదమున్నదా"యని ప్రశ్నించుచున్నారు. జపాన్ సైన్యవర్గంలో నేమున్నదో అట్టి ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పియుండెడివాడను. (నవ్వు) భవిష్యత్తును గూర్చి ఏమి చెప్పుటకును అవకాశములేదనిది. జపాన్ వారు ఆస్ట్రేలియా, బర్మా మున్నగు ప్రాంతములను బలపర్చుకొనవనే యీ ప్రాంతములకు వచ్చుటకు అంతగా అవకాశ ముండదని నాకు తోచుచున్నది.

పనిలేనివారికి హితము

ప్రస్తుతపరిస్థితులలో ఈవిశాఖపట్టణమున పనిలేనివారందరును వెళ్లిపోవచ్చును. కాని డాక్టర్లు, నర్సులు, వర్తకులు, పాలవాండ్లు, తోటీలు, అవసరమైన ఇతర పనివాండ్లు మాత్రము ఈపట్టణమున వుండితీరవలెను. అట్లుండినగాని దేశసంరక్షణకై పోరాడు నుద్యుక్తులైన సైనికవర్గమునకు తగు సౌకర్యములుండవు.

ఆంధ్ర డెమొక్రాటికు పార్టీ కాన్ఫరెన్సు

బెజవాడలో సమావేశము

బెజవాడ, ఫిబ్రవరి [illegible] ఆంధ్ర రాష్ట్ర రాడికల్ డెమొక్రాటిక్ పార్టీవారి కాన్ఫరెన్సు బెజవాడ జరుపడకీసందు బొంబాయి కార్మిక నాయకుడు మణిబెన్ కారాగారి అధ్యక్షతను సభాప్రారంభోత్సవమును కలకత్తా గుణవర్ధన్ గారు జరిపిరి.

అధ్యక్షులు ప్రసంగించుచూ కాంగ్రెసును మహాత్మాగాంధిగారిని విమర్శించుచూ మహాత్ముడు మతవిషయములు రాజకీయములందు జొప్పించిరనియు అది పనికిరాదని చెప్పిరి. తర్వాత యుద్ధమును గురించి మాట్లాడుచూ రష్యాయుద్ధములో దిగుట ఇంగ్లండు రష్యాతో కలిసి యుద్ధము చేయుటవల్ల అది ప్రజాయుద్ధముగ మారినదనియు దానికి మనము ఏమీ మరతులు కోరకుండా సహాయము చేయవలసినదిగా కోరిరి.

మరియొక సభ

ఈసమయమందు కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారు మాటలాడుటకు రాగా వారికి అవకాశ మివ్వలేదు. అందుచే కాట్రగడ్డ రాజగోపాలంగారి అధ్యక్షతను వెలుపలగల వారు ఒకసభ జరిపిరి. అందు ముక్కాముల నాగభూషణంగారు పైసభవారి చర్యను విమర్శించుచూ వుపన్యసించిరి.

గాంధిపార్కునందు వీరి ఆధిపత్యమున బహిరంగసభజరిగెను ఆసభకు గుణవర్ధన్ గారు అధ్యక్షతవహించి వారి పార్టియొక్క సిద్ధాంతములను చెప్పిరి. (స్వ. వి.)

పాఠశాలలు మూయుటవిషయమై ఆలోచనలు జరుగుచున్నవనియు, ఒకటి, రెండు రోజులు చెప్పిరి.

బస్సులను స్వాధీనము చేసికొనుట

ఈ విశాఖపట్నంజిల్లాయందలి బస్సులన్నింటిని పోలీస్‌వారు నిన్నటినుండి స్వాధీనముచేసుకొంటూ వాటిని హార్బరుఆవరణలో వుంచుతున్నారు.

లండన్ మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, ఫిబ్రవరి 25:—

బర్మాలో తిరోగమనవార్త నాకానష్టములవార్త స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారమును మందగింపజేసెను. పారిశ్రామిక వాటాలకు కొంత గిరాకియుండి ధరస్థిరంగా నుండెను. పొగాకు సారాబట్టీలు కోర్టాల్డ్సు వెలలు పెరిగెను. రైలుపట్టాల వాటాలు మందగించెను. తేయాకులు మళ్లీ మందంగా నుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం నిలుకడతో నుండెను.

విదేశధరలు

(యూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

	లండను, ఫిబ్రవరి 25:—	
	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
జాంబియా	23-1/2	23-1/2
కొన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, ఫిబ్రవరి 25:—	
	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పౌ	68½	68½
కాన్సోల్స్ 2½%	83-15/16	83-3/16
కన్వర్షనులోను 3½%	106-3/16	106-1/8
యుద్ధపత్రములు 3½	105-1/8	105-1/16
ఫండింగులోన్ 4%	115-3/16	115-1/4
విక్టరీబాండ్లు 4%	113/-	113/-
చార్టర్డ్ బ్యా॥ ఐ. ఎం. & సి.	5⅛	5⅛
ఈస్టరను బ్యాంకు పౌ	4⅛	4⅛
హాంగ్ కాంగ్ షాంగ్‌హాయ్ బ్యాంకు	51-1/2	51/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	25/-	24⅛

న్యూయార్కు దూది

	న్యూయార్కు, ఫిబ్రవరి 25:—	
	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
మార్చి 1942	18.45/18.45	18.31/18.31
మే	18.61/18.63	18.46/18.47
జూలై	18.74/18.75	18.56/18.58
అక్టోబరు	18.82/18.82	18.60/18.60
డిసంబరు	18.86/18.86	18.66/18.66
జనవరి	18.88/18.88	18.68/18.68
మధ్యరకము హాజరు	20.20	20.07
March (Highest)	18.60 at	10.59
,, (Lowest)	18.44 at	14.58

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఫిబ్రవరి 25:—

వెనుకటి ముగింపు నేటిముగింపు

టి. టి. న్యూయార్కు లండనుమీద	4.03¾	4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఫిబ్రవరి 25:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపుకు ధరలు క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బోచ్ (క్రొత్తఏప్రిల్-మే 1942)		194-0-0
,,	జూలై-ఆగస్టు	203 0 0
ఉమ్రా	(మార్చి-1942)	148-8-0
,,	మే	155-8-0
,,	(జూలై)	161-2-0
బెంగాల్	(మార్చి-1942)	181-4-0
,,	మే	135-4-0
,,	జూలై	138-4-0
బ్రోచ్ ఏప్రిల్-మే అత్యధికధర		195-4-0
,, ,, అత్యల్ప ధర		193-0-0

దూదిధర మందంగా ప్రారంభమై తొడ్డిగా వ్యాపారంవల్ల యిటూఅటూ మారుచుండి ముగింపువేళకు తక్కువలో నిలుకడతో నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, ఫిబ్రవరి 25:—

గోధుమలు	(మే)	రూ	7-4-0
అవిశెగింజలు	(మే)	రూ	9-1-8
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ	44-10-0

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

కొలంబో, ఫిబ్రవరి 25:—

నేడు రబ్బరువెల చాప 54½ సెంట్లు.

క్రేప్ 55 ,,

నిన్నటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (కొరువ 1-కి)	రూ.	47/50
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)	రూ.	550/00

(నామకం) (అ. ప్రె)

బ్రిటనుమంత్రివర్గములో మార్పులు

సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయము

వార్ధా, ఫిబ్రవరి 24:—

సి. రాజగోపాలాచారిగారు యీవాళ వార్ధాలో యునైటెడుప్రెస్సు విలేఖరితో యీలాగు చెప్పారు.

"ఈమార్పులు జరుగుటకు కారణములైన పరిస్థితులనుబట్టి చూస్తే యివి చాలా ముఖ్యమైన మార్పులనే చెప్పవలసివుంటుంది. కొత్తవారిప్పుడు మంత్రివర్గంలోకి వచ్చారు. గనక మంత్రివర్గంవారు కొత్తపద్ధతులను యేర్పరచి వెంటనే వాటిప్రకారం పనిని కూడా ప్రారంభించవలెను. లేకపోతే మంత్రులు మారినంతమాత్రాన యేవిధమైన లాభమూకలగదు. మనము కోరిన ఫలితం కలగడం మనకు ముఖ్యంగాని మంత్రులు మారడం మనకు ముఖ్యంకాదు. మనము కోరినఫలితము కలగడానికి మంత్రులు మారడము వకసాధనము మాత్రమే. ఆ యుద్ధ సామగ్రులను తయారుచేసినంతమాత్రంవల్లనే యుద్ధములో జయంకలుగదు. సమర్థులైన సైనికులువాటిని వుపయోగిస్తే జయము కలుగుతుంది. అలాగే బ్రిటనులో యిప్పుడు కొత్తగానియమించబడిన మంత్రులు తమ విధిని సమర్థతతో సరిగా నెరవేరిస్తేనే మంచి ఫలితం కలుగుతుంది. (యు. ప్రె.)

బొంబాయి మార్కెట్లమూత

బొంబాయి, ఫిబ్రవరి 25:—

బొంబాయి మార్కెట్లన్నియు యీవాళ మూయబడెను. (అ. ప్రె.)

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, ఫిబ్రవరి 25:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
54/2 నిప్పాన్ చలవరకం	10-6-0
64/2 కనుగ చలవరకం	12-4-0
84/2 నిప్పాన్ చలవరకం	18-0-0
జపాను రయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (పీ)
పూజి 20-8-0 (150 నెం. 1)	జోతి 21-0-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
2/120 నెమలి 36/- స్టార్ ఎలిఫెంటు	34/-
సుధారమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	7-14-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	5-15-0
30 నెం (5పౌనులు) బూడిదరంగు	7-13-0
30 నెం (5 పౌనులు)	9-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	7-10-0
40 నెం రంగనిలాచ్ (10 పౌ)	10-15-0
40 నెం కామధేను (10 పౌ)	10-15-0
60 నెం పయనీరు (5 పౌ)	7-15-0
,, కోతారి ,, (1 వరకం)	7-14-0
,, ఇతరరకాలు ,,	7-10-0 నుండి 8-0-0
80 నెం. వయనీరు (5 పౌనులు)	10-4-0
,, ఇతరరకాలు ,,	9-8-0
100 నెం పయనీరు ,,	14-0-0
,, ఇతరరకాలు ,,	12-9-0
28 నెం (10 పౌ)	9-4-0
80 నెం ,,	9-6-0
32 నెం ,,	9-10-0
,, వసంత ,,	

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, ఫిబ్రవరి 25:—

ఎల్లో షీటలోహ షీట్స్ ఇ. సి. సి. 20 × 40	
,, ,, (కొరువ)	405-0-0
రాగిరేకులు 20 × 40 (కొరువ)	440-0-0

వేరుసెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 26 —

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్ పప్పు ఆఫీసురకం	29-8-0	30-4-0
స్థానిక రకం		
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం		
రోటరీ	68-0-0	69-0-0
ఎక్స్‌పెల్లర్		
టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌ గలది వెల		
కొలంబో	89-0-0	90-0-0
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		90-0-0

చక్కెర ధరలు

ప్యారీ		34-4-9
కాన్పూరు	33-10-9	34-2-9
ఉయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట		34-0-9

మద్రాసు హైకోర్టు:

మలబారు నిరసనదిన ఉదంతం

అప్పీళ్లపై తీర్పు

ఒకనికి ఉరి, ఎనమండుగురికి ద్వీపాంతరవాసం

(న్యా॥ కింగ్, న్యా॥ హాపెల్)

చెన్నపురి, ఫిబ్రవరి 25:—

మలబారులో మెరాజా అనే చోట నిరసనదిన సభాఫలితంగా వచ్చిన దొమ్మి కేసులో ఉత్తరమలబారు జిల్లాసెషన్సు జడ్జి ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వము తరఫునను, ముద్దాయిల తరఫునను దాఖలుచేయబడిన అప్పీళ్లలో న్యాయమూర్తులు నిన్న తీర్పు నిచ్చిరి.

ప్రాసిక్యూషనువారి కథన మిట్లున్నది:—

1940 సం॥ సెప్టెంబరు 15 న తేదీన మలబారునం దెచ్చటనుగాని నిరసనదినసభలను జరుపరాదని మలబారు జిల్లా మేజస్ట్రేటు భారతరక్షణ నిబంధనలక్రింద నిషేధపుటుత్తర్వును జారీచేసెను. సదరు ఉత్తర్వులను ఉల్లంఘించి ముద్దాయిలు మరికొందరు కలసి మెరాజాఅనేచోట నిరసనదినసభను జరిపిరి. ఆ సమయమునకు బాలిపట్నం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కొందరు పోలీసులతో సభా సభా ప్రదేశమునకు వచ్చి సభ జరుపరాదని కోరిరి. సదరుకోర్కెను, ఉత్తరువును ఉల్లంఘించవలెనని విష్ణుభారతి అను నతడు ప్రజలను హెచ్చరించెను. గోపాలనంబియార్ పోలీసుల నెదుర్కొమని గుంపును పురిగొల్పెను. దాని ఫలితముగ పోలీసులపై రాళ్లవర్షము, కట్టెదెబ్బలు కురిసెను. సబ్ ఇన్‌స్పెక్టరు తలపై దెబ్బతగిలి క్రింద పడిపోయెను. నంబియార్ మరిఇద్దరు కలసి ఒకరాయి పుచ్చుకొని అతని తలపై కొట్టగ అతడు మరణించెను. మరి కొందరు పోలీసులు గాయపడిరి.

ఈ సందర్భమున 34 మరిపై దొమ్మి, హత్య, గాయపరచిన నేరములకు ఆరోపణ చేయబడగా జిల్లా సెషన్సుజడ్జి 14 మరిని దొమ్మి, గాయపరచిన నేరములకు రెండు మొదలు మూడేండ్లవరకు శిక్షనువిధించి మిగిలిన వారిని నిర్దోషులుగ విడిచిపుచ్చిరి.

దానిపై ముద్దాయిలు తమశిక్షను తగ్గించవలెననియు, హత్యానేరమునకు ముద్దాయిల శిక్షించవలెనని ప్రాసిక్యూషనువారు ప్రభుత్వము తరఫునను హైకోర్టుకు అప్పీళ్లను దాఖలుచేసిరి. ముద్దాయిలు సబ్ ఇన్‌స్పెక్టరు ప్రాణము తీయుటకే తలపై కొట్టిరని పబ్లిక్ ప్రాసిక్యూటరు తెలిపిరి.

ఆ వాదమును కొందరి సందర్భమున న్యాయమూర్తులు అంగీకరించుచు గోపాలనంబియారుకు ఉరిశిక్షను, మరి ఎనమండుగురి ముద్దాయిలకు ద్వీపాంతరవాసశిక్షను విధించుచు మిగతా అయిదుగురిని నిర్దోషులుగ విడచిపుచ్చిరి.

శ్రీ ఎ. కె. పిళ్లే ముద్దాయిల తరఫునను పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రౌన్ తరఫునను వాదించిరి.

హైకోర్టు వేసంగి సెలవులు

మద్రాసు హైకోర్టు వేసంగి సెలవులకుగాను మే 4 వ తేదీ నుండి జూలై 14 తేదీ వరకు మూయబడుతుంది.

అప్పెలెంటు కోర్టుజడ్జీ లీకవురు రిఫర్డు ట్రయల్సు, అవసరమైన క్రిమినల్ వర్కును చూచుటకు జూన్ మొదటి తేదీనుంచి కేసుల విచారింతురు.

శ్రీ కె. ఎస్. గణపతి (డెప్యూటీ రిజిస్ట్రారు) శ్రీ కె. సి. నంబియార్ (అసిస్టెంటు రిజిస్ట్రారు, అప్పెలెంట్ సైడ్) వికేషను ఆఫీసర్లుగ పనిచేస్తారు.

పంజాబు అరెస్టులు

లాహోరు, ఫిబ్రవరి 25:—

పంజాబు జెనరలు సేల్సు టాక్సుకు ప్రతికూలంగా వర్తకులు చేస్తున్న సత్యాగ్రహము సందర్భమునలో యీ రోజు 108 మందిని అరెస్టుచేసిరి. వారిని సెంట్రలు జెయిలుకు తీసుకొని పోయిరి.

కరాచీ, ఫిబ్రవరి 25:—

ఇచట బట్టల వర్తకులు పంజాబు వర్తకుల యెడల సానుభూతితో ఒక వారము వ్యాపారము మానిరి.

చిల్లర వర్తకులు ఒక రోజు కొట్లను మూయుచున్నారు.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఫిబ్రవరి 25:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఎక్కువగా నుండకపోయినప్పటికిని ధరలధోరణి నిలుకడతో నుండెను. ముఖ్యస్థాకు లేటి వుటాలు మొదట నిలుకడతోనుండి ముగింపువేళకు కొద్దిగా మందగించెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మరింత తగ్గెను.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి ఫిబ్రవరి 26 నుండి మార్చి 3 వ తేదీ వరకు సత్యనారాణయ, డోలాజాతర పండుగల నిమిత్తం మూయబడును.

ఇండియా స్వతంత్ర దేశమైతే

జపాను జర్మనీలు వశపరచుకొనజాలవు

డొమినియను హోదా అంటే ఏమి

డా॥ పట్టాభిగారితో మా ప్రత్యేకవిలేఖరి సంభాషణ

(మా ప్రత్యేకవిలేఖరి)

గుడివాడ, ఫిబ్రవరి 25:—

తనకు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారికి జరిగిన ప్రశ్నోత్తరములను గురించి మా ప్రత్యేక విలేఖరి యీలాగు తంతివార్తను పంపాడు.

ఇండియామంత్రి కార్యాలయం ఎత్తివేస్తే

ప్ర:—ఇండియా మంత్రి కార్యాలయము నెత్తివేసి ఇండియాను అధినివేశములమంత్రి పరిపాలనకిందవుంచినట్లయితే బ్రిటను దొరతనంవారు ఇండియా కూడా ఒక డొమినియనే అని అంగీకరించినట్లవుతుందా?

ఉ—ఇండియా దేశంమీద పరిశీలనాధికారమును లండనులో వైటుహాలునుంచి డౌనింగు స్ట్రీటుకు మార్చినంత మాత్రమునగాని వైటుహాలులో ఒక గదిలోనుంచి మరి ఒక గదిలోకి మార్చినంత మాత్రమునగాని ఇండియా డొమినియను కాజాలదు. మొదట ఆచరణలో డొమినియను ప్రతిపత్తి వున్నతరువాతనే వక దేశానికి డొమినియనుస్టేటసు కలుగుతుంది ఇండియావిషయంలో యిప్పుడు దీనికి విరుద్ధంగా జరగవలెను. ఇప్పుడు డొమినియను అంటే స్టేటసు ఫంక్షనుకూడా అన్నమాట.

పూర్వచరిత్ర

1917 న ఇండియాదేశమును సామ్రాజ్యయుద్ధసంఘంలో చేర్చారు. అప్పుడు సర్ ఎస్. పి. సింహాగారిని భారత ప్రతినిధిగా నియమించారు. అప్పటికింకా సింహాగారు ప్రభుత్వోద్యోగిగా వుండలేదు. అటుతరువాత ఆయనను వక బారనుగా చేశారు. ఆయన లార్డు సింహా అయినాడు. ఇండియా సహాయమంత్రిగా కూడా పనిచేశాడు. ఆయన పార్లమెంటు ప్రభువుల సభలో సభ్యుడు కూడా అయినాడు అప్పుడు సంధిసభలోను జాతీయ సంఘంలోను ఇండియా ప్రతినిధులు వుండేవారు. వారికి వోటుచేయడానికిన్నీ తమ అభిప్రాయములు తెలుపడానికిన్నీ కూడా అధికారం వుండేది. "ఇండియాకు డొమినియను స్టేటను లభించేలాగు ఇండియా పనిచేస్తూ క్రమముగా మీటకి వెళుతూవుంది లేక డొమినియను స్టేటసు పనిచేస్తూవుంది" అని అప్పుడు కెప్టను వెజ్జీవుడుగారు చెప్పడంలో వున్నవుద్దేశ మిదే యుద్ధ సమయములోను యుద్ధము ముగిసిన వెంటనే జరిగే సంధి యేర్పాటులలోను మాత్రమే యేదేశమునకైనా డొమినియను స్టేటను లభిస్తుంది. శాంతి సమయములో యీ స్టేటను మళ్లీ తొలగిపోతుంది. ఇప్పుడు ఇండియా మంత్రిపదవిని రద్దుచేసివట్టయితే శాంతిసమయంలో కూడా యీ స్టేటసు వుంటుంది. ఫంక్షనుసంగతి యింకా తేలలేదు.

డొమినియను హోదా అంటే ఏమి?

ఒక దేశానికి స్టేటు ఫంక్షను కలిగిందనడానికి ముఖ్య నిదర్శనాలు కొన్ని వున్నాయి. గవర్నరు జనరలు నియమించుట, తమ పతాకస్వరూపమును నిర్ణయించుట, రాజ్యాంగవిధానమును సిద్ధపరుచుటమార్పుట, బ్రిటను విషయంలో తీర్పు బడవలసిన బాకీలను నిర్ణయించుట, శాసనసభ్యులు చేయవలసిన ప్రమాణవాక్యములను స్థిరపరుచుట, విదేశాలతో సంబంధమును నిర్ణయించుట, దేశంలో హైకోర్టులవారిచ్చిన తీర్పులమీద లండనులోని ప్రివీ కౌన్సిలుకు అప్పీళ్లను చేయకుండా వుండుట, దేశంలో శాసనసభలలో చేయబడిన చట్టములు ఇంగ్లాండు రాజుగారు ఆమోదించవలెనన్న వరకు వుండకపోవుట, ప్రజల హక్కులను దేశీయులే నిర్ణయించుట మొదలైనవి వక దేశానికి డొమినియను ఫంక్షను వున్నదనడానికి ముఖ్య నిదర్శనములు. సామ్రాజ్యయుద్ధసంఘంలోను పసిఫిక్ యుద్ధసంఘంలోను దేశంయొక్క ప్రతినిధులన్నంతమాత్రమున డొమినియను ఫంక్షనుగాని స్టేటనుగాని కలుగవు. చాలా దేశాలు మొదట కాలనీలుగావుండి తరువాత డొమినియనులుగా అంగీకరించబడ్డాయి. అప్పటి పరిస్థితులనుబట్టి అలాగు జరిగింది. ఇప్పటి పరిస్థితులనుబట్టి న్నీ సామ్రాజ్యమును బట్టి న్నీ ఇండియాదేశము స్వతంత్రదేశమని బ్రిటను దొరతనంవారు మొట్టమొదట ప్రకటించవలెను. అటుతరువాత భారతీయుల మరతులకు కామనువెల్తులోని యితర దేశాలవారున్నూ బ్రిటను దేశంవారున్నూ అంగీకరించినట్టయితే భారతదేశంకూడా కామనువెల్తులో వకభాగస్వామిగా చేరుతుంది.



కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండులో స్థాపితము)

బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు.

కోడక్ రెగులర్ · వెరిక్రోమ్ పానటామిక్-X · సూపర్-XX

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

"సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడం వల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణ గలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంత ప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

3 అణాలకు 10



WILLS'S SCISSORS CIGARETTES

S—138

సప్రూసభ తీర్మానాలు

ప్ర—ఇప్పుడు ఢిల్లీలో సప్రూపార్టీవారి సభలో చేయబడిన తీర్మానములను గురించి మీ రేమి చెబుతారు?

ఉ:—సప్రూ పార్టీవారుకూడా ప్రస్తుత కాలానుగుణ్యంగా పనిచేయవలెననే కోరుతున్నారు. కాని, స్వాతంత్ర్యము అనే పదమును నిర్వచనంగాను స్పష్టంగాను ఉచ్చరించగలశక్తి వారి సహజప్రవృత్తిలో నే లేదు. ఇదే వారిలోవున్న దౌర్బల్యము. వాదించడంలో వారికధికమైనప్రజ్ఞ వుంది. వారీసభలో చేసినది యింతకంటె మరేమీ లేదు. యుద్ధం ముగిసేవరకు ఇండియాలో సెంటరులో యేర్పడగల సేమనటు గవర్నమెంటు బ్రిటను దొరతనమువారికే బాధ్యతగా వుంటుంది అనే వాక్యము వారితీర్మానములో వుంది. ఈవాక్యమును చేర్చడం బిందెడు చిక్కాని ఆవుపాలలో వక విషపుచుక్కను వేయడమువంటిదే. ఒక్క విషపుచుక్క బిందెడుపాలను విషమయంగా చేయగల శక్తి వుంది. ఆలాగే యీవాక్యములను చేర్చడంవల్ల ప్రభుత్వాధికారం బ్రిటను దొరతనం వారిదేగాని [illegible] అంగీకరించడము [illegible] చేర్చడంవల్ల తీర్మానం పూర్తిగా విరుద్ధమే అయింది. ఇండియాదేశం బ్రిటను దేశానికి లోబడేవుంటుంది-అని స్పష్టంగా చెప్పడానికి బదులుగా బాధ్యముగా వుంటుంది- అనే పదమును వీరు వుపయోగించారు. లోబడి అనే మాటకంటె బాధ్యమైనదనేమాట చాలా త్రావ్యంగాను మృదువుగాను వుంటుంది గనుక వీరు దీనిని వాడారు. ప్రస్తుత సమయంలో మన దేశీయులు సందిగ్ధం లేకుండాను మిక్కిలి స్పష్టంగాను తమ అభిప్రాయాలను చెల్లడిస్తూ వుండవలెను. పొతపగలను పూర్తిగా మరచిపోయి మనము స్వాతంత్ర్యం కొత్తన్నేహము సంపాదించుకోవచ్చును.

ప్ర:—ఇండియాకు డొమినియనుస్టేటసు వచ్చిందనుకోండి. దానిని మన దేశీయులు యేలాగు నిలబెట్టుకోగలరు?

ఉ:—సామ్రాజ్యము అధినివేశనము అనే యీ రెండు పదాలూ కూడా కాంగ్రెసువారి రాజకీయ నిఘంటువులో లేవు గనుక యీవిషయమును గురించి కాంగ్రెసువారాలోచించ నవసరంలేదు.

బార్డోలితీర్మానం ప్రభుత్వం అంగీకరిస్తే

ప్ర:—బార్డోలీ తీర్మానమునకు దొరతనంవారంగీకరిస్తే కాంగ్రెసువారేం చేస్తారు?

ఉ:—అప్పుడు భారతజాతి ఒక స్వతంత్రమైన జాతి అవుతుంది. వారు స్వతంత్రంగ నిర్ణయాలను చేస్తారు.

జపాను-ఇండియా

ప్ర:—జపానువారు మలయాను వశపరుచుకున్నట్టు ఇండియానుకూడా వశపరుచుకోరా?

ఉ. మలయా వకస్వతంత్రదేశం కాదు గనక జపానువారు దానిని వశపరుచుకున్నారు. జర్మనీ మనకు మిక్కిలి దూరంలోవుంది. జపానువారికి ఇండియాపట్ల అత్యధికమైన గౌరవభావం వుంది గనుక మనకు స్వాతంత్ర్యం లభించినట్టయితే యీరెండు దేశాలవారు కూడా మనదేశమును వశపరుచుకోజాలరు.

హిందూ లా వారసత్వంబిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

హిందూ లా వారసత్వం బిల్లు చిత్తుతయారైనది. ఈ సెషనులో అసెంబ్లీలో ప్రవేశపెట్టవచ్చును.

హిందూ వివాహాల బిల్లు గూడా దాదాపు పూర్తి అయినది. త్వరలోనే చిత్తుముసాయిదా యేర్పడవచ్చును.

జావాదీవికి అపాయము హెచ్చినది

విమాన సహాయ మత్యవసరము

డచ్ టిమారు ముఖ్యపట్టణములో జపాను సేన

మకాసారు సముద్రములో మరల శత్రునావలకు నష్టము

లండను, ఫిబ్రవరి 25:—

జావాదీవిలో పరిస్థితులు కొంచెము అదుర్దకు కారణముగానున్నవనియు, ఆదీవిలో గొప్పనౌకాశ్రయ మగు సొరబయాకు సమీపమునున్న విమానాశ్రయములు శత్రువశమగుటవల్ల ఆ నౌకాశ్రయముపై విమానదాడులు జరుపుటకు శత్రువుకు ఎక్కువ అవకాశము చిక్కినదనియు లండనులోని డచ్ అధికారులు చెప్పుచున్నారు.

విమానసహాయమువచ్చిన భయము లేదు

లండను, ఫిబ్రవరి 25:—

జావాలో ఎక్కువ జపానుసేన దిగకుండ నివారించుటకుగాను బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు యెక్కువగా విమానములను పంపుచో భయముండదు.

జపానువారు చాలాదూరమువరకు తమ సేనలను విస్తరించి యిప్పుడు జావా చేరుకొనిరి. జయించిన ప్రదేశములలో చాలా సేనను ఉంచవలసి వచ్చుటవల్ల జావాకు జపాను పరిమితమగు సైన్యమును మాత్రమే పంపగలరును, జావాకు తగినన్ని యుద్ధనావలు విమానములు చేకూరినయెడల శత్రుసేనలను యెదుర్కొన గలుగును. శత్రుసేనలు జావాలో దిగకుండ నివారించుటకు తగినన్ని విమానములను పంపనిచో, జపాను సైన్యము ఎక్కువ సేనలను పంపును. ఆ సైన్య ప్రతిఘటింపజాలియుండదు. కనుక బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు వెంటనే జావాకు ఎక్కువగా యుద్ధనావలు విమానములు పంపుట అవసరము. జావాకు పడమరను, ఉత్తరమునను, తూర్పునను గల విమానాశ్రయములు జపానువారి హస్తగతమగుటవల్ల జావాకు అపాయము హెచ్చినది.

మకాసారు సముద్రములో జపాను సైనికనావల ముంపు

జపానుసైనికులను కొనిపోవు నావలు మూడు మకాసారు సముద్రములో ముంచిగట్లు డచ్ సైనికప్రకటనలో నున్నది. మరికొన్ని గూడ ముంచినట్లు తెలియుచున్నది.

టిమారులో జపానుసేన

డచ్‌టిమారు ముఖ్యపట్టణమగు కోపాంగులో జపానుసైనికులను విమానములనుండి దిగపిరినియా, పోర్చుగీసు టిమారులో గొప్ప జపానుసేన కనిపించినదనియు ఆస్ట్రేలియా విమానమంత్రి వెలువరచిన ప్రకటన తెలుపుచున్నది.

శత్రు విమానదాడులు

బటేవియా, ఫిబ్రవరి 25:—

శత్రువిమానదాడులను ఒక డచ్ ప్రకటన యిట్లు వివరించుచున్నది:—

"జావాలో విమానాశ్రయములపై జపాను వైమానికులు దాడి సాగించుచునేయున్నారు. టాండ్‌జాంగ్‌ప్రిక్ రేవుపైన 16 శత్రు విమానములు ఒకగంటసేపు బాంబులువేసినవిగాని ఎక్కువ నష్టము కలుగలేదు. చాలా బాంబులు సముద్రములో పడినవి. మరల 16 విమానములువచ్చి దాడి సలుపసాగెనుగాని వాటిని డచ్‌విమాన విధ్వంసకఫిరంగులు చెదరగొట్టెను. బటేవియాలో బాంబు దెబ్బలకుగన్నిపెట్రోలునిలవలు మండిపోయెను. సొరబయా నౌకాశ్రయముపై శత్రు విమాన సంరంభము కేవలము నిరుపయోగమైనది. నిన్న మొత్తము 10 శత్రు విమానములు కూలెను.

బ్రిటిషు విమానదాడులు

సుమత్రాదీవిలో జపానువారి ఆక్రమణములో నున్న పాలెంబాంగు విమానాశ్రయముపై బ్రిటిషు విమానములు బాంబులు వేయగా 3 శత్రు విమానములకు నిప్పంటుకొనెను. కోటల ఆకారమున నుండు పెద్ద అమెరికను విమానములపై మోఘముగా పనిచేయుచున్నవి. మకాసార్ సముద్రములో మూడు సైనికనావలను ముంచినది ఈ విమానములే.

సొరబయాపై గొప్ప విమానపోరాటము

జావాలో సొరబయా నౌకాశ్రయముపైన అమెరికను జపాను విమానములకు ద్వంద్వయుద్ధములు జరిగినట్లును, కడకు జపానువిమానములు పారిపోయినట్లును అమెరికాసంయుక్తరాష్ట్రయుద్ధశాఖవారు ప్రకటన వెలువరచిరి. ఈ పోరాటములో పాల్గొన్న జపానువిమానములు మొత్తం 92. వాటిలో 52 బాంబర్లు 40 ఫైటర్లు. వాటిలో ఒకటి కూలినది. మరికొన్నిటికి బాగా దెబ్బతగిలెను. ఒక్క అమెరికను విమానమైనను నష్టముకాలేదు.

ఆధిన చైనీయ సైనికుల తిరుగుబాటు

జాతీయసైన్యంతో చేరి జపాను యుద్ధంచేయుట

తాయిలాండునుండి జరిగిన శత్రుదాడులను భగ్నమొనర్చుట

చుంకింగు, ఫిబ్రవరి 25:—

రాత్రి ఇట్లు ప్రకటించబడెను:—

స్త్రీయానులో జపానువారి ఆజ్ఞప్రకారము నడచే చైనీయసైనికులు ఫిబ్రవరి 18 న తిరుగుబాటుచేసి, తమ జపానీయఅధికారులను, సలహాదార్లను చంపి, ఇప్పుడు ఒక జపానీయస్థానముపై దాడిజరుపుచున్న చైనాజాతీయసేనలతో చేరినవి. నైరృతి షాన్సీ రాష్ట్రమున చైనాసేనలు హోట్సింగుదక్షిణమున జపానీయులపై దెబ్బతీయుచు, జనసమ్మర్దం కలిగించుచున్నారు.

శత్రుదాడులను తిరుగగొట్టుట

బొంబాయి, ఫిబ్రవరి 25:—

నిన్నరాత్రి చైనీయ సైన్యాధికార ప్రకటనలో, ఫిబ్రవరి 12 ఉదయమున ఉత్తర తాయిలాండునుండి శత్రువు జరిపిన మూడవ దాడిని చైనీయ, మిత్రమండలి సేనలు తిరుగగొట్టినట్లు సూచించబడెను. శత్రువుకు చాల జనసమ్మర్దం కలిగెను. మాల్మీనుకు నైరృతి గ ఒకచోటనుండి శత్రువు బయలుదేరి, ఉత్తరముగా నదినిజాట యత్నించెను. కాని వెనుకకు పారిపోవలసివచ్చెను, అని ఆ ప్రకటన తెలిపినది.

చైనాలో

ఇక్కడి అధికార వార్తాసంఘము ప్రకటించిన నేటి చైనీయ యుద్ధ వార్తా ప్రకటనలో చైనారంగమున కొద్ది పాటి యుద్ధమాత్రమే జరిగినని తెలుపబడెను. చుంకింగు రేడియోలో ఆ ప్రకటన వెలువరించబడెను. పశ్చిమహూపేలో చైనాన్యూఫ్రాంతంలో షాన్‌దగ్గర జనమంతా యుద్ధం జరిగినమీదట ఆదివారం రాత్రికి జపానీయు దాడి తిరుగగొట్టబడెను. శత్రువుకు చాలా జనసమ్మర్దం కలిగించబడెను.

దక్షిణహోనానులో కిన్హైనీయ ప్రాంతమున హాంకోర్రైల్వేమీద ఉత్తరముగ జపానీయులు నెట్టుకొనిపోవ యత్నించిరి. వారికి 100 కి పైగా జనసమ్మర్దం కలిగించి, వెనుకకు తరిమిరి.

గతవారం ఉత్తర హోనానలో యుద్ధం చేయుచున్న చైనీయులు కిన్హైనుసీనువద్ద శత్రువైలుస్టేమనుపైన సియావూనదిపై వంతెన మీద పరుసదాడులు జరిపిరి. అక్కడ రక్షణపనులలో మగ్నమై యుండిన జపానీయులు తరిమివేయబడిరి. చైనీయ కూలీలను ఇంటికి పానిచ్చిరి.

లిబియాలో గొప్ప గాలిదుమారము

అగ్నిచర్యలకు ఆటంకము

కెయిరో, ఫిబ్రవరి 25:—

మధ్యప్రాచ్య సైన్యాధికారు లిట్లు ప్రకటించిరి:—

నిన్న తీవ్రమైన గాలిదుమారం రేగుటవల్ల మెట్టచర్యలకు ఆకాశచర్యలకు అన్నిటికీ ఆటంకం కలిగినది. గస్తీదళములు అమితంగా తిరిగినా, చూపు సరిగా ఆనలేదు. శత్రువు తలపడలేదు. ఫిబ్రవరి 23-24 రాత్రి యూనియను డిఫెన్సుఫోర్సను శోధించిన ఒక గస్తీదళము టిమిమి-మెకిలీ ఉత్తరమున ఒక శత్రుఔట్టుపై అకస్మాత్తుగా దూకి, తాము నష్టపడకుండ, శత్రువుకు జనసమ్మర్దం కలిగించిరి."

మరికొన్ని రష్యను విజయములు

అన్నిరంగములందు జర్మను పరాజయము

16 వ జర్మనుసేన స్టారయా రస్సావద్ద నాశనము

స్మాలెన్‌స్కుదగ్గర మరొకస్థలమును రష్యనులు ఆక్రమించుట

లండను, ఫిబ్రవరి 25:—

సోవియటు రాత్రిప్రకటన యిట్లు తెలిపినది:—

"ఫిబ్రవరి 25 న మా సేనలు ముందుకుసాగి అనేక జనావాసములను ఆక్రమించినవి. జర్మను ఫాసిస్టు సేనలకు అపరిమితంగా నష్టమైనది, అమిత జనసమ్మర్దం కలుగుచున్నది. ఫిబ్రవరి 24 న 20 జర్మను విమానములు ఆకాశపోరాటములందు కూల్చబడినవి. మాకు అయిదు విమానములు నష్టమైనవి."

మిట్టమధ్యాహ్న ప్రకటనకు అనుబంధంలో "దక్షిణరంగమున శత్రువుకు గొప్పదెబ్బ తగిలించబడెను. జర్మనులు 20 దినముల ఘోరయుద్ధమునకు 3220 మంది అధికార్లను సైనికులను గోల్పోయిరి. ఆ దేరంగమున మరో ప్రాంతమున 2700 మంది జర్మనులు హతులైరి. తెంతు పోరాటమందు 27 టాంకులు, 160 పెద్ద ఫిరంగులు, విస్తారమైన ఇతర సామగ్రి నాశనమొనర్చబడినది."

జర్మను ప్రకటన

దక్షిణమున సోవియటు దాడులను జర్మనులు తిరుగగొట్టిరనిన్నీ, మధ్య ఉత్తరరంగములందు యుద్ధం ఇటూ అటూ జరుగుతూ జరుగుచున్నదనిన్నీ ఒక ప్రకటన తెలిపినది.

సోవియటు పురోగమనము

స్టాకహోం, ఫిబ్రవరి 25:—

స్మాలెన్‌స్కు వైపునకు తోసుకొనిపోవుచున్న సోవియటుసేన నెబోలియాను కాలంలో స్మాలెన్‌స్కుకు తూర్పున 50 మైళ్లలో నున్న డొరగబుజ్‌ను దాటి ఘనాశనమునకు పోయి, స్మాలెన్‌స్కుకు ఇంకా దగ్గరనున్న పేరు దెబుకని మరొకస్థలమును పట్టుకొన్నది. ఇక్కడికి వచ్చిన శత్రువు తీవ్రాస్త్రబట్టి రేజేవు ప్రాంతమున రష్యనులు 10 స్థలములను నాక్రమించిరి.

లెనిన్‌గ్రాదు ప్రాంతమున స్టారయా రస్సావద్ద బ్రహ్మాండమైన యుద్ధమున జయం పొందిన సోవియటు సేనలు మరొకస్థలమును పట్టుకొన్నది. యుద్ధక్షేత్రంలో పోల్చినా, నీపరు నది వైపునకు రష్యనులు జయప్రదంగా సాగుచున్నారు. లిటన్ స్కాయా అనే ముఖ్యమైన గ్రామమును ఆక్రమించిరి. జర్మనులకు అమితనష్టం కలిగించబడెను. 203 వ, 67 వ జర్మను కాల్బల డివిజనులలో ఏ కొద్ది పటాలాలు మాత్రమే మిగిలినవి. అన్ని ప్రాంతాలలో యుద్ధం లేనుచున్నది. 16 వ జర్మను సైన్యమంతా పూర్తిగా చుట్టివేయబడినది. రష్యను కొత్త సేనలు యుద్ధానికి దూకింపబడుచున్నవి. కాస్పియనసముద్ర ఉత్తరమున నున్న కజకస్తానులో అనేకమందల అశ్వికదళములు తయారుచేయబడినవి.

నైరృతిరంగము

నైరృతిరంగమున జాలము జనావాసములు విడిపింపబడిన వనిన్నీ, మరొక ప్రాంతమున జయప్రదంగా యుద్ధచర్యలు జరుగుచున్నవనిన్నీ మాస్కో రేడియో తెలిపినది. దక్షిణరంగమున ఏడు జనావాసములను విడిపించి, రెండు రైలుస్టేషనులను పట్టుకొన్నట్లు తెలిపినది. ఘోరయుద్ధం జరుగుచుండెను. శత్రు బదులుదాడులు తరుగగొట్టబడినవని తెలిపినది. మధ్యరంగమున శత్రు దుర్గస్థానములపై దెబ్బతీసి, ఎర్రసేన వాటిని స్వాధీనపరచుకొన్నది. ముందు జరుగనున్న నిర్ణయాత్మకమైన యుద్ధమునకు శక్తివ్యయము సేనలు సిద్ధపడవలెనని ఇద్దరు నాయకులు ఉత్తరువు చేసినారనికూడ తెలిపినది.

గత 24 ఘంటలలో చేకూరిన సోవియటు విజయపరంపరలలో, ఖార్కావు, ఓరెలు రంగములందు సోవియటు పురోగమనములు పేర్కొనబడినవి. నైరృతి రంగమున గత రెండుదినములలో నాలుగుజనావాసములు విడిపించబడినవి, శత్రువుకు 2250 జనసమ్మర్దం కలిగించబడెను. తొమ్మిది ఫిరంగులను, 39 మరఫిరంగులను, విస్తారమైన యుద్ధసామగ్రిని సోవియటు సైనికులు పట్టుకొనిరని ఇవాళ ఉదయం మాస్కో రేడియో తెలిపినది. దక్షిణరంగమున ఒకపోరాటమందు 2700 జర్మను అధికార్లు సైనికులు హతులైరి. విస్తారమైన సామగ్రి రష్యనులకు చిక్కినది. తొసాకురోతుబలములు నాజీప్రాంతమున విస్తారముగా గుమికూడుచున్నవి. లెనిన్‌గ్రాదు ఫ్యాక్టరీలనుండి టాంకులు, గుండ్లు, బాంబులు తయారై ప్రవాహాసరళిగా వచ్చుచున్నవి. ఒక ఫ్యాక్టరీ 25 దినాలలో తయారుచేయవలెనని చెప్పిన సామగ్రిని 13 దినాలలో తయారుచేసెంది.

హిట్లరుకు మంచిదెబ్బ

స్టారియా రస్సాలో 16 వ జర్మను సైన్యముయొక్క పరిపూర్ణ పరాజయము హిట్లరుకు స్వయంగా తగిలిన గొప్పదెబ్బ అని రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. ఎంత కష్టమైనా సరే నిలబడవలెనని ఆ సేనకు హిట్లరు ఆజ్ఞాపించి యుండెను. 16 వ సైన్యము ఆ ప్రకారమే లొంగిపోవుటను నిరాకరించినది. జర్మనులు ఇంకా అనేక గ్రామాలలో నున్నారు గాని ఒక్కటొక్కటిగా వాటిని రష్యనులు స్వాధీనపరచుకొనుచున్నారు.

జర్మను రాకపోకలకు ప్రమాదము

డొరగబుజీను రష్యనులు పట్టుకొనుటలో జర్మనులకు ఉత్తర దక్షిణ రాకపోకలకు ఉపద్రవం కలిగినది. వ్యాజమాప్రాంత సేనలకు సరఫరాలు పంపుట కష్టమైపోయింది. ఆపట్టణం నీపరువదితీరమున నున్నది. పట్టణంలో శత్రువు 400 హతులను, విస్తారమైన సామగ్రిని గోల్పోయెను. స్టారయారస్సా విజయం చాలా గొప్పదని అనలిస్టువ్యాఖ్య. శత్రువుకు భోగట్టా తెలియుననే కారణమున రష్యనులు తమ గమనమును పూర్తిగా తెలుపుటలేదు. ప్రథమశ్రేణి స్థితిగతులు చిందరవందరగా నున్నందున జర్మను హైకమాండు వారికి రష్యనులు తెలిపినదేగాని సరియైన భోగట్టా తెలియుటలేదు.

రష్యాలో అమెరికను సామగ్రిని సోవియటు సేనలు ఉపయోగించుచున్నవి. కొత్తగా సామగ్రి పంపబడెను.— అని వాషింగటనులో తాత్కాలిక విదేశాంగమంత్రి సమ్నరువెల్స్ చెప్పెను.

అంతిమ పోరాటానికి సర్వసన్నాహాలు

నాజీ యోధాగ్రేసరులకు హిట్లరు సందేశం

బర్లిన్, ఫిబ్రవరి 24:—

నాజీ పార్టీ 22 వ వార్షికోత్సవము సందర్భమున యీవాళ మునిచ్ పారాకోట్టులో జరిగిన నాజీ యోధాగ్రేసరులకు సందేశంలో హిట్లరు యీరీతిని పలికెను—

మనపై విజృంభించటానికి మన శత్రువు విశేషంగా ఆశలు ఉంచియుండిన శీతకాలము అంతమగుచున్న యీ సమయమున ప్రధాన కార్యాలయమును నేను వదలజాలను. నూరేండ్లుగా ఎప్పుడూలేక ఈమారు చాలా ముందుగా నవంబరులోనే శీతకాలం సంభవించినది. ఈమంచువలన చారిత్రాత్మకమైన జర్మను విజయ పరంపరలు తాత్కాలికముగా ఆగిపోవలసివచ్చెను. మన సేనలు వెనుకకు తగ్గగలవని శత్రువు ఆశించెను. వారి ఆశ నిష్ఫలంచేసెను. మన నాజీ యోధులును మిత్రదేశాల యోధులును వెనుక దేసవినెలలయిన జూన్, జూలయి, ఆగస్టు, సెప్టెంబరులం దేరీతిని దారుణమైన ఎండకు ఓర్చి గొప్ప విజయాలు సాధించిరో అదే రీతిని డిశంబరు, జనవరి, ఫిబ్రవరి మాసాలందు ధైర్యంతోను త్యాగబుద్ధితోను అత్యంత తీక్ష్ణమైన మంచులో శీతకాలం కష్టాల నెదుర్కొన్నారు.

విశేషమైన చలిరోజు లిప్పుడు దాటిపోయినవి. దక్షిణరష్యాలోను క్రైమియాలోను మంచు కరగుటకు ప్రారంభమగుచున్న యీ సమయమున నేను ప్రధాన కార్యాలయమును వదల జాలను. అంతిమ పోరాటానికి సర్వ సన్నాహాలు సిద్ధపరుపబడుచున్నవి.

అంకారాలో బాంబు ప్రేలుడు

జర్మను రాయబారి ప్రాణాంతీయ డాని కనునందేహం

లండన్, ఫిబ్రవరి 25:—

అంకారాలో బాంబు ప్రేలిన సంఘటన వృత్తాంతమునూర్చి చిన్నవేదిక లండనులో అధికారవర్గానికి అందెను. ఈ ప్రేలుడు జరిగినస్థలమునకుసమీపంగానుండే బ్రిటిష్‌రాయబార కార్యాలయములో యిద్దరికి గాయాలు తగిలెనా, భవనంలో ప్రాణహాని కలుగలేదు. వీధిలో నొక వ్యక్తి చనిపోయినట్లును అచ్చట సమీపమునలో నుండిన జర్మనురాయబారి, ఆతనిభార్య ఒడిదుడుకువల్ల చలించిపోయిరి. ఒక వ్యక్తి రహస్యంగా నేదో ఒక వస్తువును పేలికలలో పట్టుకొని తీసుకొని వెళ్తూ యుండెననియు, అతడే బాంబు ప్రేల్చియుండు ననియు నెంచబడుచున్నది. ఆ మార్గాన వెళ్లుచుండిన యిద్దరు బాలికలు గాయపడిరి. అంకారా గవర్నరు దేశీయ శాఖా మంత్రి ప్రముఖ పోలీసు అధికారులు ఆ స్థలానికి వెళ్లి చూచిరి. వాన్ పేపన్ వారి సతి సమీపంగా యీ బాంబు ప్రేల్చినందున జర్మను రాయబారి ప్రాణాంతీయటానికి ఉద్దేశింపబడియుండవచ్చు నని యెంచబడుచున్నది. పోలీసులు విచారణ చేస్తున్నారు.

లాస్‌ఆంజిలాస్‌పై విమాన రాక

వట్టి తప్పుహెచ్చరిక యని కల్నలు నాక్సు ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 26.—

శత్రువిమానములు రెండు జట్లుగా అమెరికా పశ్చిమ కోస్తామీదికి ఇవాళ వేకువన వచ్చినవని శ్వేతభవనప్రతినిధి సూచించెను.

సాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 25:—

ఇవాళవేకువన మూడు ఘంటలతర్వాత విమానఘోషతత్ఘోషలు బాగుచేయబడినవి. బాంబులు పడలేదు. విమానములు కూల్చబడలేదు, అని పశ్చిమాధికారవర్గమువారు అధికారరీత్యా ప్రకటించిరి.

కల్నలు నాక్సు ప్రకటన

వాషింగ్టను, ఫిబ్రవరి 26:—

నిన్నరాత్రి లాస్ ఆంజలాస్ ప్రాంతమున "శత్రువిమానములు" రాక గురించి తనకు వచ్చినవార్తలతో అది వట్టితప్పుభయ మని తెలుపబడెనని ఇవాళ పత్రికాసమాలోచక సభలో నౌకా కార్యదర్శి కల్నల్ నాక్సు చెప్పెను. "నిన్నరాత్రి లాస్ ఆంజిలాస్ మీదికి విమానాలే రాలేదు. అనగా మాకు తెలిసినదానినిబట్టి అని రాలేదు. ఏపీ కనిపించలేదు. చాలాదూరం పరిశీలన జరిగినది" అని అతడు చెప్పెను.

బ్రిటిషు, అమెరికను నౌకానష్టములు

అమితంగా హెచ్చినవి

దూరప్రాచ్య యుద్ధఫలితము

లండను, ఫిబ్రవరి 25:—

దూరప్రాచ్యమునకు యుద్ధం వ్యాపించుటవల్ల నిన్న ప్రధాని తెలిపినట్లు మన నౌకానష్టములు ప్రమాదకరంగా హెచ్చినవి, అమెరికను నావలు కూడా చాలా ముంచివేయబడినవి, అందువల్ల మొత్తం మిత్రమండలి నష్టం "చాలా హెచ్చుతూత్తమే" అయిందని ఇవాళ ఇక్కడ అధికారరీత్యా తెలుపబడెను.

జర్మనులు, జపానీయులు "మొత్తతిలాపులకే" పెట్లుచున్నారు. బ్రిటిషుకోస్తా సమీపము గట్టితావులు. కాని అమెరికావైపున జలాంతర్గామి విధ్వంసక చర్యలు ఇంకా పూర్తిఫలితమునకు రాలేదు. వర్తకనావలను ఇంకా సాయుధ మొనర్చలేదు కాబోలు. అందువల్ల, యూబోట్లు తమ టార్పెడోలను పాడుపుచేసుకొనుచూ, పైకివచ్చి ఫిరంగులను వినియోగించగలుగుచున్నవి.

శత్రునౌకావిఘాతములు

మూడు జలాంతర్గాములు ముంచబడినవి

15 జపాను యుద్ధనావలు నాశనమైనవని కల్నల్ నాక్సు వివరణ

వాషింగ్టను, ఫిబ్రవరి 25:—

జనవరి, ఫిబ్రవరి మాసములలో అట్లాంటిక్‌లో మూడు జలాంతర్గాములు ముంచబడినవి. 49 పైన దెబ్బతీయబడెను. ఫలితములు తెలియదు, అని నౌకా కార్యదర్శి కల్నల్ నాక్సు తెలిపెను.

పేకులం కరక్కులో, మార్షలు జిల్బర్టు లంకలపై దాడిలో నాశనంచేయబడినవి గాక, పసిఫిక్‌లో మరికొన్ని శత్రుజలాంతర్గాములు ముంచబడినవనటకు రుజువున్నది.

డిసెంబరు 10, ఫిబ్రవరి 24 మధ్య యూనైటెడు స్టేట్సు బలగముల చర్యవల్ల, జపానువారికి 15 యుద్ధసంబంధమైన నావలు ముంచబడినవి. మూడు ముంచబడినవని నమ్మకము. రెండు పాడుచేయబడినవి. 38 వర్తకనావలు ముంచబడినవి. నాలుగు ముంచబడినవని నమ్మకము. మూడు పాడుచేయబడినవి.

జనవరి మాసములో యూనైటెడుస్టేట్సు పక్క సముద్రములలో యూనైటెడు దేశాలకు చెందిన 22 నావలపైటార్పెడోలు ప్రయోగింపబడినవి 30 డిగ్రీల లాంజిట్యూడు పడమటి ప్రాంతములో మరి ఎనిమిదింటిపై దెబ్బతీయబడెను.

ఫిబ్రవరిసెలలో 23 వ తేదీతో సహా, యూనైటెడుస్టేట్సు కోస్తా సముద్రములలో 23 యూనైటెడు విదేశముల నావలపై శత్రు జలాంతర్గాములు దెబ్బతీసినవి. 31 డిగ్రీల లాంజిట్యూడు పడమటి ప్రాంతంలో మరి 31 నావలపై దెబ్బతీయబడెను.

ఈ లెక్కలు నౌకాశాఖ ప్రకటనలలో తెలుపబడినవి. కల్నల్ నాక్సు పత్రికా సమాలోచన సభలో చెప్పెను.

మాండలే వంకకు శత్రువు పోవుచో

చైనాసేనలతో గొప్ప యుద్ధము జరుగును

అమెరికను టాంకులు ఉపయోగమునకు రాగలవు

రంగూను రక్షణావకాశములు - అన్నాలిస్టు అభిప్రాయం

చంకింగు, ఫిబ్రవరి 26:—

సిటాంగునదివద్ద ఇప్పుడున్న ప్రదేశమునుండి దక్షిణముగా రంగూనుకు రాక, రెండువందలమైళ్లు ఉత్తరముగాపోయి మాండలేను పట్టుకొనుటకు జపానువారు ప్రయత్నించునెడల చైనాసేనలతో గొప్ప యుద్ధము జరుగు ననియు గొప్ప చైనాసేనలు మాండలే ప్రదేశమునకు పంపబడుచున్నవనియు రంగూనునుండి వచ్చిన ఆస్ట్రేలియను విలేఖరి చెప్పెను.

చంకింగు, ఫిబ్రవరి 26:—

ఈ మాండలే యుద్ధరంగంలో అమెరికను టాంకులు ఫిరంగులు ఉపయోగింపబడునని యు, ఆసియాఖండములో అమెరికనుటాంకులు పోరుటకు ఇదే ప్రథమపర్యాయమనియు ఆస్ట్రేలియను విలేఖరి తెలిపెను. బాంబరు విమానములసంఖ్య (అనగా బాంబులువేయు విమానములసంఖ్య) తక్కువగానున్నది. అట్టి విమానములు మరికొన్ని అమెరికానుండి వచ్చుచో ఈ యుద్ధరంగములో విజయము చేకూరును.

రంగూను రక్షణావకాశము

లండను, ఫిబ్రవరి 26:—

అన్నాలిస్టు నేడు బర్మా యుద్ధమును గురించి చేసినవ్యాఖ్యానములో ఇట్లుకలదు:—

"రంగూనునుండి ప్రజలనందరిని పంపివేసిరి కనుక భయభ్రాంతిచే వారు నలుమూలల పరుగిడుట వల్ల సైనికులు యుద్ధము చేయుటకు ఆటంకము ఏర్పడదు. కాని టాబ్రూకువలె ఎంతకాలమైనను శత్రువుకు లొంగిపోకుండ రంగూనగూడ నిలువబడగలుగునా అను విషయము విచారణీయము. టాబ్రూకుకు గొప్ప యుద్ధనావల రక్షణ యుండెనుకాని రంగూనుకు అటువంటిరక్షణ లేదు. రంగూనుకు చుట్టుప్రక్కల నున్న ప్రదేశము విస్తారమైనదిగనక శత్రువు ఎక్కడనో ఒకమూల సేననుదింపుచో అచ్చటికి సేననుకొనిపోయి ఎదిరించుట కష్టము. కాని ఆప్రదేశమువరిపొలములతో నిండియుండుటవల్ల శత్రుసైనికులు ముందుకు వచ్చుటకు దారి సుగమముగా నుండదు.

రంగూనునుపట్టుకొనుట అనవసరము

అసలు రంగూనును పట్టుకొనవలసిన అవసరము జపానువారికి లేదు. ఎందుకనగా బ్రిటిషువారు ఇప్పుడు రంగూనునుండి చైనాకు సప్లయిలు పంపుటలేదు. కాబట్టి శత్రువు రంగూనును పట్టుకొనుటకు అవసరముగా తన సైనికబలమును వృథాపరచుకొనునని తోచదు.

రంగూనును చుట్టివేయుటకు ఉపాయములు

అందుకు బదులు రంగూనుకు 185 మైళ్ళ ఉత్తరమున నున్న ప్రోంటవుంగూ పట్టణములను పట్టుకొనిన చాలును. రంగూనునుండి బగ్గా-వైనా రోడుకు సప్లయిలు పోవుటకు వీలే ఉండదు. మధ్య అడ్డు పెట్టినటగును. రంగూనునుచుట్టి మట్టినట్లగును. పెగూను పట్టుకొనినచో ఇట్టి ఫలితము తప్పక కలుగును. పెగూపు వుత్తరమునున్న స్థలములపై పాపూనునుండి జపానువారు దెబ్బకొట్ట వచ్చును. తాయిలాండులోని చెంగ్‌మాయినుండి పాపూను పమీతమువరకు జపానువారొక రోడు వేసిరి. ఆ రోడుమీదుగా తాయిలాండునుండి పెగూనను, పెగూకు వుత్తరమునున్న ప్రదేశమునకును వచ్చుటకు వీలుండును. ఈ రెంటిని వశపరచుకొనుచో రంగూను ఒంటరియై పోవును.

మాండలేపై జపానువారి దృష్టి

ఇంకను ఉత్తరమున తాయిలాండు ఉత్తర భాగములోని బియెంగ్‌మాయినుండి సాకా సంస్థానములమీదుగా మాండలేలాషియోల మీదకు పడమరగా జపాను సేనలను పంపవచ్చును. రంగూను చుట్టుప్రక్కలనున్న ప్రదేశమునుండి ఉత్తరముగాను సేనలను మాండలేకు పంపవచ్చును. లాషియోచుట్టూ బర్మా-వైనారోడు ప్రారంభమగుచున్నది.

రంగూనులో మార్చియించిన సేనకొలదిటన్నుల యుద్ధసామగ్రి ఇదివరకే వెడలిపోయినది. వైనాకుపోవు మార్గములో నున్నది.

సిటాంగునదిని శత్రువుదాటుట కష్టం

ప్రస్తుతం జపానుసేన సిటాంగునది కివతలనున్నది. ఈ నది వెడల్పైనది గనుక దీనిని దాటుట కష్టము. ఆ నదిమీద నున్న వంతెనను బ్రిటిషువారు నాశనము చేసిరి. బిలిన్, సిటాంగునదుల మధ్యనున్న ప్రదేశములో ఉభయపక్షములకు తీవ్రమగు సమ్మెగలిగెను ఫిలిప్పైన్సులో జపానువారికి ఎంతప్రతిఘటనమున్నదో, ఈ ప్రదేశములోగూడ అంత ప్రతిఘటనముండెను. శత్రువును నిలువరించిన కొలదిని అమూల్యమగు వ్యవధి చిక్కుచున్నది. ఆ వ్యవధి సుపయోగించుకొని బ్రిటిషువారు బలపడగలరు.

సిటాంగునదినుండి జపానువారు దక్షిణముగా రంగూనుకు రావచ్చును. లేక ఉత్తరమున మాండలేకు పోవచ్చును.

సిటాంగునదికి ఆవలిబడ్డున బ్రిటిషుపక్ష సేనలు స్థిరపడియున్నవి.

రంగూనులో ఉత్తరువులు

రంగూను, ఫిబ్రవరి 25:—

రంగూనులో రాత్రిలూట ఎవ్వరును బయటకు రాగూడదని ఉత్తరువు చేసిరి. దొంగతనములు దోపిళ్లు జరుగకుండ నివారించు పని మాచుకొనుభారము ఒక సేనానికి ఒప్పగింపబడినది.

31 జపాను విమానము లొక్కరోజులో కూలుట

10 జపాను ఫైటరు విమానములను నిన్న బ్రిటిషు అమెరికను ఫైటరు విమానములు పడగొట్టినట్లు తెలియుచున్నది. గొప్ప విమాన పోరాటము జరిగెను.

మిత్రమండలి సేనలపై సమిష్టి అధికారము

ఆస్ట్రేలియా పార్లమెంటులో మంత్రి ప్రకటన

క్యాన్బెరా, ఫిబ్రవరి 25:—

ఆస్ట్రేలియా పార్లమెంటు సమావేశంలో విదేశవ్యవహారాలమంత్రి డా॥ ఇవాట్ గారు యిట్లు ప్రసంగించిరి. అమెరికాకు విశేష బలముకలదని చెప్పినయెడల అమెరికాఅందను ఆస్ట్రేలియాచేత భద్రంగానుండ నెంచుచున్నదనే అర్థముకాదు. ఆస్ట్రేలియా శత్రుసేనలను శక్తికొలది ప్రతిఘటించే స్థిరసంకల్పముతోనే యున్నది.

జపానుయొక్క సర్వతోముఖవ్యాప్తి అక్షరాజ్యాల ప్రతికూలదేశాలకు మిక్కిలి ఉపద్రవకరమ. జనాభాసంఖ్యలనుగుణించి మిత్రమండలి బలము అక్షరాజ్యాలకంటె ఎక్కువగానున్నదని అనుకొని మనంమోసపోకూడదు. మనము వెనుకకు తగ్గేవిధానమును యికమానిశత్రువుకు ముందు దెబ్బమనమే కొట్టినగాని విజయము పొందజాలము. ఆస్ట్రేలియా సైన్యబలము తక్కువైనప్పటికి సింగపూరు రక్షణార్థం ఆస్ట్రేలియా కొంత సైనికులను పంపెను. యుద్ధనిర్వహణం ఫలవంతంగా జరుగుటకు మిత్రమండలి సేనలన్నిటికి ఒక అధికారి క్రిందనుండి పని చేయడం ఆవశ్యకము. అట్లు చేసినగాని విజయం సాధించలేము.

మనిలా తీరమునుండి జపాను సేన వెడలిపోవుట

లింగాయన్ తీరమునకు పోయినదా?

అమెరికను సేన వెనుక దిగుచేమో అనుభయము

వాషింగ్టను, ఫిబ్రవరి 25:—

ఫిలిప్పైన్సులో బాటాను ప్రదేశములో యుద్ధము స్తంభించినటు కనబడుచున్నది.

మనిలా సముద్రప్రాంతమునుండి జపాను సేనలు వెడలిపోయినవి. బహుశః లింగాయను సముద్రతీరమునకు పోయియుండును. అమెరికనుసేన ఇచ్చటదిగి అపాయము కలిగించునేమో యని భయపడుటల్లనే జపానుసేన ఇచ్చటికి పోయినది.

ఫిలిప్పైన్సులో అమెరికను సేనలు కనబరచుచున్న శౌర్యమును మెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళ శాఖామాత్యులను నాక్స్ గారు ప్రశంసించిరి.

యుద్ధసంఘసభ

ఆస్ట్రేలియను యుద్ధసంఘసభ నిన్న జరిగెను. వలసరాజ్యాల అధికారులు ఆస్ట్రేలియా సైనికోద్యోగులు హాజరైరి. యుద్ధనిర్వహణ పద్ధతులు నిశ్చయించినట్లు కర్టిన్ గారు చెప్పిరి. దక్షిణ ఫసిఫికు ప్రాంతరక్షణ విషయమై యుద్ధతంత్ర విషయాలను నిపుణులుచర్చిస్తున్నారు.

యుద్ధసంఘము బహుశా తిరిగి శుక్రవారం సమావేశమగును.

జావాలో విషమ పరిస్థితి

ఆంధ్రపత్రిక

ఇండియా భవిష్యత్తు-
సర్ స్టాఫర్డ్ క్రిప్స్ సూచన

జాతీయభావ పరిణామమున విశ్వవిద్యాలయముల బాధ్యత

పౌరసేన నిర్మాణావసరము

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారి సూచనలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోపన్యాసం

హైదరాబాదు, ఫిబ్రవరి 26:—

నేడిచట ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవ సమయమున సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు ఉపన్యసించుచు నిజమైన జాతీయ భావము పరిణామము గాంచునట్లు విశ్వవిద్యాలయములు తోడ్పడుట అవసరమనియు, పౌరసేన నిర్మాణము ముఖ్యావసరమనియు జెప్పిరి.

వారింకను యిట్లుపన్యసించిరి.

"నేడు మన యువకులను అపూర్వములైన నూత్నసమస్య లెన్నో యెదుర్కొనుచున్నవి. శత్రువు మన గుమ్మములోనికి వచ్చియున్నాడు. ఈ యంశములను గ్రహించనివారు అంధులే అనవలెను. ఈ సమయములో నిజమైన జాతీయభావము పరిణామముగాంచుటవసరము. అంతేగాక ప్రభుత్వసైన్యములతోబాటు పౌరసేన నిర్మాణమును అత్యావసరము. ఇందు శరీరదార్ఢ్యము గల్గి, సశిక్షితులైన విద్యావంతులు యువకులు చేరవలెను. వారు యేవిధముగను శత్రుయుద్ధతి కలుగకుండా యెదుర్కొనగలరు. వారిమూలముగనే శాంతిభ్రాతృత్వములు గల నూత్నయుగము స్థాపితము గాగలదు.

చైనా సాదృశ్యము

ఇట్టి విధిని చైనావిద్యార్థులు నిర్వర్తించుచున్నారు. వారును మనవలెనే జాతిమతభేదము లెన్నింటితో నో అవస్థలు పడుచున్నారు. అయినను జాతీయ కార్యములందు ప్రపంచ మెన్నటికిని మరువని విధమున నిమగ్నులై యున్నారు. ఈ మధ్యనే చైనాలో బ్రిటిషుప్రతినిధిగా నుండి రష్యాకు ప్రతినిధిగా పోతున్న సర్ ఆర్చిబాల్డ్ క్లార్కు కారుగారు చైనాలోని ఉపాధ్యాయులు విద్యార్థులుగూడా విద్యాలయములపై, గ్రంథాలయములపై శాస్త్రపరిశోధనాలయములపై బాంబులు పడ్డప్పుడు యేవిధముగా తమ తలలమీదను భుజములమీదను, పుస్తకములన్ను సామానును పెట్టుకొని మోసుకొనిపోయి మిగిలినవానిని భద్రపరచిరో వర్ణింపగా వింటిని. ప్రొఫెసర్లు పండితులు స్థలాంతరములకుబోయి విజ్ఞానదీపికను ప్రసరింపజేయుచుండిరి. ఈ విద్యాప్రచారముతోబాటు సంఘసేవ జేయుచు ఆర్తులకు తోడ్పడుచుండిరి. ఇది పారాశికమైన వీరచరిత్ర. ఇందు వృద్ధులైన ఆస్మదాదులకు దగిన శిక్షణము గాని, దృష్టిగాని లేదు. కాని, యీదేశపు యువకులు మాత్రము యిట్టి యుత్సాహమును ప్రదర్శింపకున్న భారతజాతీయ విశ్వాసమున కెంతో కొలదుపట్టును. లేకున్న శూన్యమైనగావచ్చును.

పాశ్చాత్యవిద్యాలయాదర్శములు

ఉస్మానియా విశ్వవిద్యాలయాదర్శము 1918 లో స్థాపించినప్పటినుండియు కొన్ని ఆదర్శములతో పని చేయుచున్నది. భారతదేశ భాష ద్వారా విద్య గరపుచుండెను. పరీక్షలను జేయుటయేగాక బోధనము జేయు విశ్వవిద్యాలయముగ నుండెను. దేశభాషాపరిపూర్ణత స్థాయిందుగలదు. విద్యార్థులకు సౌన్యమైనంతవరకు వసతిగృహములు గలవు. ఈ పునాదులమీద నీ విశ్వవిద్యాలయము అభివృద్ధి యగుచున్నది. తివాంకూరు విశ్వవిద్యాలయము నడుపుటలో ముఖ్యముగా పరీక్షలు జరుపుటతో విద్యార్థుల ఆరోగ్యభాగ్యమునకు భంగము గలుగుచున్న అంశము గమనించబడెను. అందుచేత యీ విశ్వవిద్యాలయ కళాశాలలందును పాఠశాలలందును శరీరవ్యాయామమునకు ప్రాముఖ్య మీయబడెను. శరీరపరిశ్రమవిధానమున ప్రాచీ ప్రతీచీ పద్ధతుల నవలంబించుచుండిరి. జీవితములో నన్ని కళలకును ప్రాముఖ్యము గలదనియెంచి యీ విశ్వవిద్యాలయము తీపురాతన నృత్యములను, కళలను ఉద్ధరించి వానిని బోధించుటయను, సంగీతకళను బోధించుటకును అవకాశము కల్పించిరి.

ఉపాధ్యాయుల విధి

విశ్వవిద్యాలయ ఘనాభివృద్ధికి నిర్మాణమునకు ఉపాధ్యాయుల మీదనే యెక్కువ బాధ్యత గలదు. అట్లేవిద్యార్థుల విజ్ఞానమును భావమును సంస్కరించగలరు. ఈవిజ్ఞాన భావసంస్కారము మీదనే విశ్వవిద్యాలయము జాతీయ జీవితమునకు దోడ్పడగలశక్తి ఆధారపడి యుండును. మస్లీం నాగరకత, మస్లీం ఆదర్శములు గూడ యిట్టి భావముగనే ఆశాంతిచుచు సానుభూతితో నుండెను. పైపాపుర విశ్వవిద్యాలయమును చూడుడు. అందు ఇరాం మాఫకు మౌలదైలను పైనే పుట్టకు యెక్కువబొద్దు అవసరమగుటచేత అభిమానము మాఫదగిన పరిశ్రమల పట్టిక మార్చబడినది. ప్రజల సప్లయికిగాను వారములో రెండురోజులు మాత్రము ప్రత్యేకించు ఆచారము చాల రోజులనుండి కలదు. అది క్రొత్తదికాదు. తరువాత ప్రభుత్వము వారు మార్చుచేసిరి. ఈమార్పువలన స్థితిగతులు బాగుపడవచ్చును.

రైల్వే సభ్యుని వాగ్దానము

స్థితిగతులను పరిశీలింపవలసినదని ప్రొఫెసర్ జెవన్జీ, సర్ హెన్రీ రిచర్డ్సన్ గారలు కోరగా, రైల్వేబోర్డు విచారణగావించునని సర్ ఆంధ్రూక్లాగారు సభవారికి వచ్చజెప్పిరి.

సరుకు బట్వాడాలో యిబ్బందులు

సర్ హెన్రీ గిడ్నీ కోతతీర్మానము

సరుకు బట్వాడాలో యిబ్బందులు కలుగుచున్నవనియు, రైల్వేపరిపాలనము సరిగా లేదనియు, ఉద్యోగులు దయాదాక్షిణ్యములతో ప్రవర్తించుటలేదనియు తెలుపుటకుగాను సర్ హెన్రీ గిడ్నీగారొక కోతతీర్మానము ప్రతిపాదించిరి. ఇంజనుల నిర్మాణమునకు గిడ్నీగారు ప్రాముఖ్య మొసంగిరి.

ఇచ్చటి ఉపయోగమునకై గాక విదేశములు పంపుటకుగాను 100 ఇంజనులు తయారగుచున్నమాట నిజమేనా? అని సర్ గిడ్నీగారడిగిరి. మిగుళ్లలో విశేషభాగము ఇంజనుల నిర్మాణమునకై వినియోగింపవలెను. డ్రైవరులు చాలకాలము పనిచేయవలసి వచ్చుచున్నది.-అని గిడ్నీగారనిరి.

ఉద్యోగములలో నిమ్నజాతులు

ఉద్యోగములలో షెడ్యూల్డు తరగతులు చాలతక్కువగానున్నారని రావుసాహెబు శివరాజ్ గారనిరి. మద్రాసులో మహమ్మదీయుల లేక పంజాబునుండి తెప్పించిరి. ఇతరదేశములనుండి తిరిగివచ్చినవారిని పంపివేయుటలో బిరోషీయులకు, భారతీయులకు విచక్షణ చూపుచుండిరి- అని శివరాజ్ గారనిరి.

రైల్వేలలో మహమ్మదీయుల తక్కువగా నున్నారని అజమారాలీగారనిరి. వాగనులు తక్కువగానున్నవని దేశముఖ్, నామెన్ గారలు చెప్పిరి.

సర్ ఆంధ్రూక్లాగారు

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఆంధ్రూక్లాగారు ముఖ్యముగా వాగనుల కొరతవిషయమై చెప్పిరి. "వాగనులు, ఇంజనులు చాల యెక్కువగా నున్నవనియు, వానిని తగ్గింపవలెననియు 1937 సం॥లో వెడ్జిన్‌వుడ్ కమిటీవారు తెలిపియుండిరి. రైల్వేబోర్డు సభ్యులు, రైల్వేఅధికారులు సెలవునాలు తగ్గింపవలెనని ఉత్తరవులు చేసితిమి. సైనికాధికారులకు సెలవునాలు ప్రత్యేకింపరాదని సర్వసేనాధిపతి ఉత్తరవు చేసెను. డ్రైవరులపనివిషయమై ఆలోచింతును.

రామ్సేస్కాటుగారు

సరుకు బట్వాడా యిబ్బందులను వెంటనే తొలగింపవలసి యున్నది. ఇది చాల ముఖ్యసమస్య. వార్ట్రాన్సపోర్టుబోర్డు అధికారులు, విధులు ఏమి? సరుకు బట్వాడా విషయమై ఆలోచించుటకు ప్రభుత్వములో ప్రత్యేకశాఖకలదా? లేనిచో, వెంటనే ఏర్పరుపవలెను- అని రామ్సేస్కాటుగారు చెప్పిరి.

తీర్మానము నిరాకరింపబడెను.

రైల్వే పనివారికి ప్రావిడెంటు ఫండు

ఎన్. ఎమ్. జోషీ తీర్మానము

రైల్వే పనివారికి ప్రావిడెంటు ఫండు విషయమై జోషీగారొక కోతతీర్మానము ప్రతిపాదించిరి. ఈ తీర్మానముగూడ ఆఖరుకు నిరాకరింపబడెను.

జోషీగారి ప్రతిపాదనము

తీర్మానమును ప్రతిపాదించుచు జోషీగారిట్లు చెప్పిరి:—

రెండు సంవత్సరములక్రింద 30 రూపాయలలోపు ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు ఏర్పరుపబడెను. దీని అందరికి వర్తింపజేయవలెను. ఖాళీలు లేకక్రిందివారికి ప్రమోషనులు ఆగిపోయినవి. ప్రభుత్వమువారీ విషయము ఆలోచింపవలెను.

కొద్దిజీతగాండ్ర దురవస్థ

సర్ గిడ్నీ, నామెన్, జన్నుదాసుమెహతాగారలు తీర్మానమును సమర్థించిరి. మెహతాగారు మాటలాడుచు, ఆహారపదార్థముల ధరలు 100 కి 30 వంతులు పెరిగినవి. జీతములు 100 కి 15 వంతులకంటె హెచ్చుగా లేవు. ప్రావిడెంటుఫండుకు కట్టుట విచ్ఛిన్నముగా నున్నది. చిన్నజీతగాండ్రదురవస్థ చాల జాలికరముగానున్నది అని చెప్పెను.

సర్ ఆంధ్రూక్లాగారు

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఆంధ్రూక్లాగారిట్లు చెప్పిరి:—

రైల్వే ఛార్జీలు తగ్గింపవలసిన ఆవశ్యకత

భారత శాసనసభలో చర్చ

వాగనుల కొరతవల్ల ఇబ్బందులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

భారతదేశములో రైల్వేలేట్లు, ఛార్జీలు హెచ్చుగానున్న విషయమును చర్చించుటకై నేడు భారతశాసనసభలో శ్రీ జమ్నుదాసు మెహతాగారు రైల్వేబోర్డు డిమాండులో 100 రూపాయలు తగ్గింపవలెనను తీర్మానము ప్రతిపాదించిరి. ఆఖరుకు ఈ తీర్మానము 36-28 వోట్లచే నిరాకరింపబడెను.

ఛార్జీలు హెచ్చుగా నున్నందుకు కారణము

కోత తీర్మానమును ప్రతిపాదించుచు శ్రీ జమ్నుదాసు మెహతాగారిట్లు చెప్పిరి:-

భారతదేశములో ఛార్జీలు హెచ్చుగానే యున్నవి. ఖర్చులు, వడ్డీలు, తరుగులుమళ్లుట కెంత ఛార్జీలు ండవలెనో అంతే యుండవలెను, గానియెక్కువగానుండరాదు. భారతదేశములో లాభములు పొందుటకై పూర్చున్నవారు 12కోట్లరూపాయలు పోసుకొనుచుండుటచే ప్రయాణీకులు హెచ్చుచార్జీలు యివ్వవలసి వచ్చుచున్నది.

నిజాము రైల్వేనమరింపవలెను

కె. సి. నియోగి, నెవల్‌రాయ్, మౌల్వీ అబ్దుల్‌గనీ, ఉమ్రాలీషాగారలు తీర్మానమును సమర్థించిరి. 1939 సం॥ అక్టోబరుతో నంతమగు సంవత్సరమున నిజామ్‌స్టేట్‌రయిల్వేకు ఆదాయముతగ్గగా ఛార్జీలుతగ్గించుటచే నదిభర్తియయ్యెనని నియోగిగారు చెప్పిరి. నిజాము రయిల్వేమార్గ మనుసరణీయ మని ఆయన చెప్పెను.

రైల్వేబోర్డునభ్యర్థి సంజాయిషీ

రైల్వే బోర్డు సభ్యుడగు రేపరగారిట్లు చెప్పిరి:—

చీనాతోపోల్చిచూచినచో మనరేట్లు, ఛార్జీలు తక్కువ దేశములో రేట్లు యిప్పటిమాదిరిగా నుండుటకు రెండు కారణములు కలవు. (1) టిక్కెట్లు లేకుండ ప్రయాణము చేయువారు విశేషముగా నుండుట. (2) కూలి హెచ్చుగా నిచ్చు దేశములనుండి మనము పరికరములను తెప్పించుకొనుచుండుట. నిజాము రైల్వేలో రేట్లు యితర రైల్వేలకంటె హెచ్చుగా నుండుటచే వానిని తగ్గింపవలసివచ్చెను. 1936-37 నుండి 1940-41 వరకు సరుకులమీద రేట్లు టన్నుకు 6.17 పైసలనుండి 6.1 వరకు తగ్గెను. మామూలు తరగతి ఛార్జీలు మైలుకు 3 దమ్మిడీలనుండి 3 5 దమ్మిడీలకు హెచ్చినవి కాని యిందువలన మెహతాగారన్నట్లు 10 కోట్లు రావు.

రైల్వేసభ్యుని ప్రత్యుత్తరము

చర్చకు సర్ ఆంధ్రూక్లాగారు యింకను సమాధాన మొసంగుచు యిప్పుడు వివిధరైల్వేలలో నవలంబించుచున్న రేట్ల విధానము విచక్షణతోగూడిన సమర్థమని చెప్పెను. భారతదేశ మంతటికిని ఒకేవిధమైన రైల్వే విధానమును మనము నిర్మించుకొనవలసినచో ప్రతి రైల్వేయొక్క ఆర్థికస్థితినిబట్టి యెంత రేటు విధింపదగునో అంత రేటుమాత్రమే విధించుపద్ధతి నవలంబింపరాదు అని ఆయన చెప్పెను

వాగనుల కొరత

కె. సి. నియోగిగారి కోతతీర్మానము

ప్రజోపయోగమునకు బొగ్గు చేరవేయు వాగనులకొరతను చర్చించుటకుగాను శ్రీ కె. సి. నియోగిగారు ప్రతిపాదించిన కోతతీర్మానమొకటి సభవారిచే నిరాకరింపబడెను.

ప్రజలకు సప్లయి సరిగా జరుగకపోయెను

నియోగిగారు తీర్మానము ప్రతిపాదించుచు యిట్లు చెప్పెను:—

రోజుకు 8000 వాగనులు బొగ్గు సప్లయికి నిర్ణయింపబడినను అందులో యుద్ధావసరములకు, మున్నగువానికి 2100 వాగనులు ప్రత్యేకింపబడెడి. ప్రజల అవసరములకు 900 మాత్రమే యుండెను. జనవరి మధ్యభాగములో ఈస్టిండియన్, బెంగాల్ నాగపూరు రైల్వేలు కోల్ సప్లయిమిటీని ఆలోచింపకుండ వారమునకు 5 రోజులు వాగనులను ఆపివేసిరి. ఈ విషయమును విచారించి, ప్రజలకు కష్టములు కొలగింపవలెను.

రేపర్ ప్రత్యుత్తరము

రేపర్‌గారు ఈక్రింది విధముగా చెప్పిరి:—

గనులలో పనివారు తక్కువగనుటవలన జనవరిలో బొగ్గు ఉత్పత్తి తగ్గెను. ఇందువలన ప్రజలకు, ప్రజోపయోగములగు సంస్థలకు గూడ బొగ్గుసప్లయి తగ్గిపోయెను. యుద్ధసప్లయిలను తయారుచేయు పరిశ్రమలకు అవసరమగునంత బొగ్గు సప్లయి యగుచున్నది. ఇందువలన ప్రజలకు సప్లయి సరిగా జరుగకపోయెను.

రైల్వే ఛార్జీలు

స్థితిగతులను పరిశీలింపవలసినదని ప్రొఫెసర్ జెవన్జీ, సర్ హెన్రీ రిచర్డ్సన్ గారల కోరగా, రైల్వేబోర్డు విచారణగావించునని సర్ ఆంధ్రూక్లాగారు సభవారికి వచ్చజెప్పిరి.

సరుకు బట్వాడాలో యిబ్బందులు

సర్ హెన్రీ గిడ్నీ కోతతీర్మానము

సరుకు బట్వాడాలో యిబ్బందులు కలుగుచున్నవనియు, రైల్వేపరిపాలనము సరిగా లేదనియు, ఉద్యోగులు దయాదాక్షిణ్యములతో ప్రవర్తించుటలేదనియు తెలుపుటకుగాను సర్ హెన్రీ గిడ్నీగారొక కోతతీర్మానము ప్రతిపాదించిరి. ఇంజనుల నిర్మాణమునకు గిడ్నీగారు ప్రాముఖ్య మొసంగిరి.

ఇచ్చటి ఉపయోగమునకై గాక విదేశములు పంపుటకుగాను 100 ఇంజనులు తయారగుచున్నమాట నిజమేనా? అని సర్ గిడ్నీగారడిగిరి. మిగుళ్లలో విశేషభాగము ఇంజనుల నిర్మాణమునకై వినియోగింపవలెను. డ్రైవరులు చాలకాలము పనిచేయవలసి వచ్చుచున్నది.-అని గిడ్నీగారనిరి.

ఉద్యోగములలో నిమ్నజాతులు

ఉద్యోగములలో షెడ్యూల్డు తరగతులు చాలతక్కువగానున్నారని రావుసాహెబు శివరాజ్ గారనిరి. మద్రాసులో మహమ్మదీయుల లేక పంజాబునుండి తెప్పించిరి. ఇతరదేశములనుండి తిరిగివచ్చినవారిని పంపివేయుటలో బిరోషీయులకు, భారతీయులకు విచక్షణ చూపుచుండిరి- అని శివరాజ్ గారనిరి.

రైల్వేలలో మహమ్మదీయుల తక్కువగా నున్నారని అజమారాలీగారనిరి. వాగనులు తక్కువగానున్నవని దేశముఖ్, నామెన్ గారలు చెప్పిరి.

సర్ ఆంధ్రూక్లాగారు

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఆంధ్రూక్లాగారు ముఖ్యముగా వాగనుల కొరతవిషయమై చెప్పిరి. "వాగనులు, ఇంజనులు చాల యెక్కువగా నున్నవనియు, వానిని తగ్గింపవలెననియు 1937 సం॥లో వెడ్జిన్‌వుడ్ కమిటీవారు తెలిపియుండిరి. రైల్వేబోర్డు సభ్యులు, రైల్వేఅధికారులు సెలవునాలు తగ్గింపవలెనని ఉత్తరవులు చేసితిమి. సైనికాధికారులకు సెలవునాలు ప్రత్యేకింపరాదని సర్వసేనాధిపతి ఉత్తరవు చేసెను. డ్రైవరులపనివిషయమై ఆలోచింతును.

రామ్సేస్కాటుగారు

సరుకు బట్వాడా యిబ్బందులను వెంటనే తొలగింపవలసి యున్నది. ఇది చాల ముఖ్యసమస్య. వార్ట్రాన్సపోర్టుబోర్డు అధికారులు, విధులు ఏమి? సరుకు బట్వాడా విషయమై ఆలోచించుటకు ప్రభుత్వములో ప్రత్యేకశాఖకలదా? లేనిచో, వెంటనే ఏర్పరుపవలెను- అని రామ్సేస్కాటుగారు చెప్పిరి.

తీర్మానము నిరాకరింపబడెను.

రైల్వే పనివారికి ప్రావిడెంటు ఫండు

ఎన్. ఎమ్. జోషీ తీర్మానము

రైల్వే పనివారికి ప్రావిడెంటు ఫండు విషయమై జోషీగారొక కోతతీర్మానము ప్రతిపాదించిరి. ఈ తీర్మానముగూడ ఆఖరుకు నిరాకరింపబడెను.

జోషీగారి ప్రతిపాదనము

తీర్మానమును ప్రతిపాదించుచు జోషీగారిట్లు చెప్పిరి:—

రెండు సంవత్సరములక్రింద 30 రూపాయలలోపు ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు ఏర్పరుపబడెను. దీని అందరికి వర్తింపజేయవలెను. ఖాళీలు లేకక్రిందివారికి ప్రమోషనులు ఆగిపోయినవి. ప్రభుత్వమువారీ విషయము ఆలోచింపవలెను.

కొద్దిజీతగాండ్ర దురవస్థ

సర్ గిడ్నీ, నామెన్, జన్నుదాసుమెహతాగారలు తీర్మానమును సమర్థించిరి. మెహతాగారు మాటలాడుచు, ఆహారపదార్థముల ధరలు 100 కి 30 వంతులు పెరిగినవి. జీతములు 100 కి 15 వంతులకంటె హెచ్చుగా లేవు. ప్రావిడెంటుఫండుకు కట్టుట విచ్ఛిన్నముగా నున్నది. చిన్నజీతగాండ్రదురవస్థ చాల జాలికరముగానున్నది అని చెప్పెను.

సర్ ఆంధ్రూక్లాగారు

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఆంధ్రూక్లాగారిట్లు చెప్పిరి: —

రాజప్రతినిధి కార్యవర్గం

తూర్పిగ భారతీయులే యుండెదరు

రాష్ట్రాలవిషయమై రాజప్రతినిధి గవర్నరుల సంభాషణలు

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

వైస్రాయి తోసం ప్రదించటానికి మద్రాసు, బిహార్ రాష్ట్రాల గవర్నర్లు ఇక్కడకువచ్చారు. మిగతా మరికొన్ని రాష్ట్రాల గవర్నర్లు వారం, పదిరోజులలోగా ఇక్కడకు వస్తారనుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితులను, కర్తవ్యాన్ని గూర్చి వీరు ఆలోచిస్తున్నారు.

కాంగ్రెసు లీగ పరిష్కారం సాధ్యం కాదనే అనుకోవచ్చు. అందుమూలాన ప్రత్యామ్నాయ పేరుమీదని చిత్రిస్తున్నారు. అధికారతత్వ సంబంధాలను మరికొందరిని చేర్చుకోవడమే లేక ప్రస్తుత శాసనసభలను అట్లాగే ఉంచి తొలగించడానికి వీలులేని కార్యవర్గాలను ఏర్పరుద్దామా అనే మీమాంస పీడిస్తోంది. రెండవదే కొంచెమించుమించు ఖాయమనవచ్చు.

తక్కువగా సభ్యుణ్ణి భారతీయుణ్ణి నియమించమని కుంజ్రూగారు ప్రతిపాదించే తీర్మానాన్ని ప్రభుత్వమువారు ప్రతిఘటించరనీ, తటస్థంగా ఉండి, చేయబడిన సూచనలన్నీ లండనుకు తెలియపరుస్తారని అనుకుంటున్నారు. దీనికి చాలాగొంజలక్రితమే ఇందుకు ప్రతీకారము ప్రభుత్వంవారంగీకరించారనుకుంటున్నారు. కామన్స చర్చకు చర్చిలు సమాధానంకోసం సభ్యులు ఎదురుచూస్తున్నారు. కామన్ససభలో ఇంతఘాటుగ ఇండియా విషయమై చర్చ జరుగలేదు. మంత్రివర్గపునర్మార్పులు కొంతవిశేషంగా కనిపించినా, ఇంతమాత్రంతో ఏమైనజరుగనున్నదని అనుకోరాదనుకుంటున్నారు. క్రమంగా రాజప్రతినిధి కార్యవర్గమంతా భారతీయుత్వం చేసేప్రతిపాదనలు ఆలోచనలో ఉన్నాయట.

యుద్ధమంత్రివర్గంలో భారతదేశంతరఫున పనిచెయ్యటానికి వైస్రాయి కార్యవర్గంలోని ముగ్గురు భారతీయులు తమ అసమర్థతను వెల్లడించారని తెలుస్తోంది. ఏదో ఒక బిందుసందర్భంలో మద్రాసు గవర్నరు హోప్ గారు జిన్నాగారిని కలుసుకొని మాట్లాడారని అనుకుంటున్నారు.

బర్మానుండి రక్షార్థులు

చిట్టగాంగ్, ఫిబ్రవరి 26:—

బర్మానుండి రక్షార్థులు సుమారు 1400 మంది రంగూనునుండి యిక్కడికి వచ్చిరి. భూమార్గమున ప్రయాణంచేస్తూ అనేకులు యిక్కడ వస్తున్నారు. నిస్సహాయులైన వారికి సాహాయ్య మొసగుటకు ఏర్పాట్లుజరుగుచున్నవి. (అ. ప్రె.)

అందరికి ప్రావిడెంటుఫండు యేర్పరుచుచూ మెహతాగారన్నట్లు సూచి 72 లక్షలు వారు. ప్రతి సంవత్సరము 72 లక్షలు చెల్లింపవలసి వచ్చును. కనుక యిష్టము వచ్చినవారు, పైకము ప్రతినెల చెల్లింపగలవారికి ప్రావిడెంటుఫండు యేర్పరిచెదను. ఇందు విషయమై రైల్వే మెన్సు ఫెడరేషనుతో ఆలోచింతును. ఇప్పుడు 15 నెలల జీతము (చాలించుకొన్నప్పటి జీతము) గ్రాటుయిటీగా యిచ్చుచున్నారు. రైల్వే పనివారి ఫెడరేషనుతో ఆలోచించుటవలన పనివారికి యెక్కువ లాభము కలుగునని ఆశించుచున్నాను. (అ. ప్రె.)

* * *

యుద్ధమంత్రివర్గములో భారతప్రతినిధి

భారతశాసనసభలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

యుద్ధమంత్రివర్గము నందును, పసిఫిక్ యుద్ధకార్యనిర్వహణందును ఒక ప్రతినిధిని నియోగించవలసినదని బ్రిటిషు ప్రభుత్వమువారు గానించిన ఆహ్వానమును ఇండియా ప్రభుత్వమువారు అంగీకరించిరా? భారతదేశ ప్రతినిధి నియమించిరా? అని భారతశాసన సభలో నేటిఉదయము ఎన్. ఎమ్ జోషీగారు ప్రశ్నించిరి.

ఆనీగారు: ఈవిషయము చెప్పగలస్థితిలో నేనులేను.

సర్ హోమీమోడీ, దరఖాస్తులు పంపుకొనవచ్చును. (నవ్వు)

నియోగి: ఇండియా ప్రభుత్వమువారు గానించిన విజ్ఞాపనమునందలి బ్రిటిషు ప్రభుత్వమువారు ఈసంస్థలలో భారతీయులను నియమింప దలిచిరా?

ఆనీగారు: ఇండియా, బ్రిటిషు ప్రభుత్వముల మధ్య జరుగు ఉత్తర ప్రత్యుత్తరములను సభవారికి తెలుప వీలులేదని నేను అనేకసార్లు చెప్పియుంటిని. (అ. ప్రె.)

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "లండన్ న్యూగోల్డు" న కట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను చేర్వడనినది. ఎన్నటికి మాయకుండనందు కెమికల్ బంగారము యికొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "లండన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీగాజులు, 2 జతలచెవిపోసులు, 2 చేతిఉంగరములుగల ఒక శాంపిలు పెటును, యీ తగ్గింపు తీపిజేతుకమును పేర్రాసుకొనువారికి పంపుదును.

ఉచితము:—బొమ్మల కొయ్యటంగాను పూర్తివివరములతో ఉచితముగా పంపబడును.

LONDON COMMERCIAL CO., (L. 3-2/85)
Post Box No. 165, (A. P. M.) LAHORE, (INDIA).

పాఠశాలలను మూయవలెను

హైకోర్టును మార్చవలెను

వెంటనే నగరం జరుగవలసినపనులు గురించి మేయరుకమిటి సిఫారసులు

చెన్నపురి, ఫిబ్రవరి 2'.—

మేయరు చక్రయ్యచెట్టిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం నగరరక్షణ సంఘంవారు పట్టణానికి సంబంధించిన అత్యావసరవిషయాలను కర్తవ్యాన్నిగూర్చి చర్చించారు.

ఇంతవరకు రంగూన్, సింగపూరు, మలయాలనుండివచ్చిన రక్షార్థుల సంఖ్య 14,500. వీరికి సహాయం చెయ్యటానికి రూ 8,345 సంఘంవారిదగ్గర ఉన్నదని తెలుపబడింది. ఇందులకు తోడ్పడుతూఉన్న వలంటీరు సంస్థలు అభినందింపబడినవి. సత్యమూర్తిగారి ప్రతిపాదనపై మార్చి మొదటి తేదీనుండి, పల్లుమాసాలు పాఠశాలలు, కళాశాలలు మూసివెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుచు తీర్మానించారు.

కె భాష్యంగారు మాట్లాడుతూ హైకోర్టును మార్చవలసిందిగ బార్ అసోసియేషను వారు కోరినట్లున, అందువల్ల దానిని లయోలాగాని, పచ్చయప్పగాని, క్రిస్టియన్ కళాశాలకు ఎచ్చటకో మార్చవలెనని అధికారులు తలంచుట సంతోషింపదగ్గదే నన్నారు.

వందరూపాయల లోజీతగాండ్రకు ఒక నెల జీతం అడ్వాన్సు ఇవ్వవలెననీ, రికలాంగులను పట్టణంనుంచిపంపించెయ్యాలెననీ సభవారు అంగీకరించారు.

ప్రమాదపరిస్థితులలో పాకిస్థాన్లు ఏమి చేస్తారో తెలియకుండాఉండనీ, అదుపులోనే ఎవరిదోడ్డుపు వారు సుస్థిరంచేసుకోవడానికి సిద్ధంకావాలని డివిజన్ కౌన్సిలర్లు నగరవాసులకు చెప్పాలని కమిషనరు వారాలను.

పట్టణంలో ప్రధాన అవసర సంస్థల ఉద్యోగుల, రక్షించడానికి ప్రభుత్వం తగు సౌకర్యాలు చేయుచున్నారు. మద్రాసు చుట్టుపట్ల 15 మైళ్లదూరం 25 రోజులపట్టంలో ఉండే మూడు లక్షలమంది జనానికి సరిపడే ఆహార పదార్థాల సరకుల విక్రయశాలలు అయిదుచోట పెట్టాలని తీర్మానించారు

డా. కృష్ణరావుగారు నగరంలో 40 చోట్ల చికిత్సాకేంద్రాలను పెట్టడానికి ప్రభుత్వంమొదట రూ 1,000మంజూరుచేశారన్నవిధాల సహాయం చెయ్యాలన్నారు. డాక్టర్లు జౌషధవిక్రయశాలవారు తగిన సహాయం చేయాలని కోరబడినది. దీనివల్ల ఇళ్లదగ్గర రక్షణగోతులు త్రవ్వించవలెనని తీర్మానించారు. 84,500 అడుగుల గోతులు త్రవ్వాలనీ, ఇందుకు సుమారు 5½ లక్షలు ఖర్చుఅవుననీ ఈనెలఖర్చు 50,000 అ. గోతులు త్రవ్వబడునని మేయరు చెప్పారు. వెంకటాచలంచెట్టిగారిని సరుసంఘ ఉపాధ్యక్షునిగ ఎన్నుకున్నారు. మేయరు చక్రయచెట్టిగారినేవను, సత్యమూర్తిగారు ఉద్గడించారు.

ఇండ్లకు యుద్ధము భీమా

మదరాసులో నున్న ఇండ్లన్నింటికి యుద్ధప్రమాదం భీమా బలవంతంగా చేయించాలని కోరుచు ఒక తీర్మానమును, కార్పొరేషను ఉద్యోగులందరికి రూ 100 ల జీతంలోపు వారికి, కుటుంబాలను పంపివేయుటకు రెండు నెలల జీతాలు యిప్పించాలని కోరుచు వేరొక తీర్మానము ప్రతిపాదింపకార్పొరేషను సభ్యులు 12 మంది కోరినందున మేయరుగారు ప్రత్యేక సభను యేర్పాటు చేయుదురు.

కోటలో సివిలుకచేరీలు

మిలిటరీవారడిగితే ఖాళీచేయబడును

మదరాసు, ఫిబ్రవరి 26:—

మదరాసు ఫోర్టుసెంటుజార్జి కోటను మిలిటరీ అధికారులు కోరినచో అందున్న సివిలు కచేరీలన్నియు ఖాళీచేయబడునని అధికారవర్గాలు తెలియుచున్నది ప్రభుత్వ వివిధ కచేరీలును, రిజిస్ట్రేషనుశాఖ, అకౌంటెంటు-జనరలుఆఫీసు, లోకలుఫండు అకౌంట్సు ఎగ్జామినరీ కచేరీ కోటలోనున్నవి అవి వేరొకచోటికి మార్చుటకు ఏర్పాటులు జరుగుచున్నవని తెలియుచున్నది. వీటిలో ఉద్యోగుల గుమాస్తాలు సుమారు వేయిమంది యుందురు.

మదరాసులో నెసలుతిరుగుట

మదరాసు, ఫిబ్రవరి 25:—

మదరాసుగారిజనసేనలు ప్రాక్టీసుకొరకు ఫిబ్రవరి 25, 26 అర్ధరాత్రినుండి 27 అర్ధరాత్రివరకు రెండు రోజులలోను మదరాసులోను చేరువప్రాంతములందును పగలు రాత్రి కూడ తిరుగుచుండును. కావున ప్రజలు భీతిభీతిని చెంద నవసరంలేదని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

ప్రభుత్వసెలవుదినములు తగ్గించుట

యుద్ధకాలమునందు యీ దినపు ప్రభుత్వ కార్యాలయముల సెలవుదినములు రద్దుచేయబడినట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి: —

భోగిపండుగ, సూర్యగ్రహణం, ఈస్టరు సోమవారం, జులయి,15 తేదీ అర్థసంవత్సరం లెక్కలదినం, క్రిస్మసులో 27, 28, 29, 31 (ఆదివారం పడితే సెలవే) రాజుగారి జన్మదినం, క్రిస్టమసు 24, 30 తేదీలు, శ్రీరామనవమి, ప్రతినెల మూడోశనివారం, క్రైస్తవులకు అసెండెన్సీదినము, హిందువులకు చంద్రగ్రహణం, మహమ్మదీయులకు మొహరం, 8, 9 దినములు. స్థానిక సంప్రదాయముల ననుసరించి జిలాలయందు దిష్టు శెలవు కూడ రద్దుచేయబడును. ఈ ఉత్తరువు ఫిబ్రవరి 23 నుండి అమలునకు వచ్చెను.

పాలు పెరుగు